ANDHRA BHOOMI Grams 'BHOOMI'
SECUNDERABAD ANDHRA PRADESH Phone Editorial—72127 Office—Three Lines—72126 Redg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్ స్పెషలిస్ట్స్
KARACHI BAKERY
మోజంజాహీ మార్కెట్, సికింద్రాబాద్ బ్రాంచ్
ఎడిషన్లు, హైదరాబాద్ ఫోన్ 40598
(KHAN & SONS)

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

112427

5 సంవత్సరాల గ్యారంటీ
22 క్యారెట్ బంగారం
ఎంతో అందమైన బెజవాడ నగలు.
PER PAIR SIZE 2 Rs 12.00
అజంతా గోల్డ్ కవరింగ్ వర్క్స్ (రజత)
విలకలపూడి పోష్ట్ మచిలీపట్నం. ఆంధ్ర

సంపుటి 11 : సంచిక 287 * సికింద్రాబాద్ 25—7—1971 ఆదివారం * 8 పేజీలు 18 పైసలు

ప్రజాసమితి ప్రత్యేకరాష్ట్రవాంఛను విడనాడినందుకు ముఖ్యమంత్రి హర్షం

ప్రధాని పైసంపూర్ణవిశ్వాసంవ్యక్తపరచినందుకు రాజీ.సి.ఎస్.నాయకులు తమకుతగ్గరగావస్తున్నారనివివరణ

గవర్నరుకు ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి విధానసభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 24

ప్రత్యేక రాష్ట్రవాదుల వైఖరిలో మార్పు వచ్చినట్టుగా కనిపిస్తుంది దంపట్ల హర్షవ్యక్తపరచినూ, ప్రత్యేక రాష్ట్ర కాంక్షను వారు విడనాడినందుకు సంతసిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సోమవారం విధానసభలో అన్నారు.

ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలర్పించే తీర్మానంపై ఐదు రోజులుగా సాగిన చర్చకు సమాధానమిస్తూ ఇటీవలికాలంలో తెలంగాణా అభివృద్ధికై జరిగిన కృషిని ఆయన సమీక్షించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన వివరించారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కావాలనే కోర్కెను విడనాడినట్లుగా కనిపిస్తున్నందుకు హర్షిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. "ఇది అత్యంత హర్షదాయకం" రాష్ట్ర అభివృద్ధికి దాని సమైక్యతను పటిష్టం చేయడానికి పనం కృషి చేయాలి" అని ఆయన అన్నారు.

ఇటీవలి సంవత్సరాలలో సంభవించిన అవాంఛనీయ సంఘటనలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా నిరోధించాలి. "పరస్పర సహకారంతో ప్రయత్నించాలనీ, "పరస్పరమైన ప్రజాస్వామిక పద్ధతిలో పరిష్కరించుకోవాలి" అనీ ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో ఎన్నో వదంతులు షికారుగా ఉన్నాయనీ "అయితే నేను వదంతులవల్ల కృంగిపోను, బెదరిపోలేను లోంగిపోను," అని ఆయన ప్రకటించారు.

ప్రత్యేక తెలంగాణా వాంఛను విడనాడారన్న అభిప్రాయం ముఖ్యమంత్రికి ఎలా కలిగిందో తెలుసుకోగోరుతున్నామని ఇటీవల ప్రజాసమితి నాయకులు శ్రీ మదనమోహన్, శ్రీ టి పురుషోత్తమరావు ముఖ్యమంత్రి ప్రసంగం ముగిసిపోతుందనగా ప్రశ్నించారు.

విధాన మండలిలో తమ పార్టీకి విశ్వాసం ఉన్నదనీ ప్రస్తుతం ఢిల్లీలో రూపొందిస్తున్న పరిష్కారంపై తమ పార్టీ వైఖరి ఆధారపడి ఉంటుందని శ్రీ మదన్ మోహన్ ప్రకటించగా ముఖ్యమంత్రి దీనుగ్రహంతో ఇలా అన్నారు "మనజాతీయ నాయకత్వంలో విశ్వాసం ఉంచడంద్వారా మీరు మాకు చాలా సన్నిహితులయినందుకు నాకు సంతోషంగా ఉన్నది"

శ్రీ మదన్ మోహన్ (విశ్వేశ్వరరావు వర్గ నాయకుడు) శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి మౌనంవల్ల ప్రత్యేక తెలంగాణా వాంఛను విడనాడడం జరిగిందని స్పష్టపడుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

నాయకత్వంలో మార్పు సంభవమనే వదంతులున్నట్టు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి కె రావు పేర్కొనగా, అది శాసన సభ నిరయించవలసిన విషయమని ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణా ప్రజల ఇబ్బందులను త్వరితగతిన తొలగించడం లేదన్న విమర్శను ప్రస్తావిస్తూ, సాధించిన అభివృద్ధిని సమీక్షించే నిమిత్తం వివిధ కమిటీలు నిర్దిష్ట వ్యవధిలో సమావేశమౌతూనే ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆరునెలల కొకసారికి బదులుగా మూడు నెలలకొకసారి వంతున ఈ సమావేశాలు జరగాలన్న సూచనను తాను ఇటీవల బలపరిచినట్టు ఆయన తెలిపారు.

దీర్ఘకాలిక అభివృద్ధిపథకాలు

తెలంగాణా, రాయలసీమ, సర్కార్ జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికై దీర్ఘకాలికాభివృద్ధి ప్రణాళికలను రూపొందించవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

ప్రజలకు నిజమైన విధేయులని చెప్పి కొంతమందికి లాభం కలిగజేసారు నుమారు 98 శాతం మంది ఉద్యోగులు విధేయులు లేదని పరిగణించిన తరువాత ఇక వారితో ప్రభుత్వ కార్యక్రమాలను ఎలా నిర్వహించగలరని ఆయన విమర్శించారు.

తరువాత పోలీస్ కాల్పులలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు పెన్షన్ చెల్లించాలని కూడా శ్రీ రాఘవాచారి కోరారు.

ప్రభుత్వం చేయగలిగినంతవరకూ చేసినందుకు శ కిలికిమించి ఏమీ చేయజాలదనీ ఆర్థిక మంత్రి అన్నారు.

1956 నుండి ఉద్యోగులకు ఏ విధంగా లాభం కలిగజేసినదీ వివరిస్తూ నమ్మకం ప్రభుత్వ బాధ్యతలేదని ఆయన చెప్పారు.

చర్చలకు కూడా ఎన్నడూ నిరాకరించలేదని ఆయన చెప్పారు.

సెలవులు అంశం కొలవడానికి పూర్వమే నమ్మ ప్రారంభమైనందువల్ల అనుబంధాల సెలవులు వచ్చినాయని పాఠ్యాయులకు జీతం ఇవ్వలేదని ఆయన చెప్పారు.

అధ్యాపకులు కాలేజీ ఎన్.జి.వోలు అడగారు దానికి ప్రభుత్వం సమ్మతించినది వేతనాలలో కేంద్ర పద్ధతిలో పరిష్కరించడానికి అధికారులతో ఒక కమిటీని నియమించాలని నిర్ణయం జరిగినదని ఆర్థిక మంత్రి వివరించారు.

ఆ తరువాత తీర్మానాన్ని వోటింగ్‌కు పెట్టగా వీగిపోయినది.

విధాన పరిషత్ తిరిగి ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశమవుతుంది.

ఆ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీయుతులు ఎన్ కోదేశ్వరరావు, ఎ. జోసెఫ్, వి రాజగోపాలనాయుడు, కె ఎల్ సోమచంద్ర, జి. ముత్యారెడ్డి, గిరిధరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు బిల్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 24

ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ పద్ధతి పద్ధతిపై హైదరాబాద్ నగరాభివృద్ధికి ఒక సంస్థను ఏర్పాటుచేయడానికి బిల్లు సిద్ధంగా ఉన్నది.

విధానసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలర్పించే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ విషయం వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం నుండి లభించిన 4 కోటి 50 లక్షల రూపాయల సహాయంలోను 2 కోట్ల రూపాయలు నగరంలో డ్రెయినేజి పథకం అభివృద్ధికి వినియోగిస్తున్నారు మిగిలిన మొత్తాన్ని ఇతర పథకాలపై వినియోగిస్తున్నారు కాల్పొరేషన్ చెప్పిన పనులలో అధికభాగం సెప్టెంబర్ నాటికి పూర్తికాగలవని మిగిలిన పనులు 1972 ఫిబ్రవరి నాటికి పూర్తికాగలవని అధికారులు తనకు హామీ ఇచ్చినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

సమ్మెకాలానికి జీతం ఇవ్వాలనే సూచనకు మంత్రి నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 24

ఎన్.జి.వోలకు, ఉపాధ్యాయులకు సమ్మె కాలపు జీతం చెల్లించాలనే ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థనను ఆర్థిక మంత్రి విజయభాస్కరరెడ్డి నేడు విధాన పరిషత్తులో తోసిపుచ్చారు.

ప్రభుత్వ సిబ్బందీ, ఉపాధ్యాయులూ ఇటీవల 18 రోజులపాటు సమ్మె జరిపిన విషయం పాఠకులకు విదితమే.

ఆ సమ్మె కాలానికి జీతం ఇవ్వకపోవడంపట్ల అసమ్మతి ప్రకటనూ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థనను నిరాకరించారు.

ముందు 15 రోజులవరకూ సమ్మె కొనసాగనిచ్చి ఆ తరువాత ఆ కాలాన్ని 'లీవు'గా పరిగణించి జీతం ఇవ్వకపోవడం వల్ల అసమ్మతి ప్రకటనూ ప్రవేశపెట్టిన ఆ తీర్మానం వీగిపోయినది.

జనసంఘ్ సభ్యుడు శ్రీ వై.సి రంగారెడ్డి ప్రతిపాదించిన ఆ తీర్మానానికి అనుకూలంగా 18 మంది, వ్యతిరేకంగా 59 మంది వోటు చేసారు.

సమ్మె కాలానికి జీతం ఇవ్వకపోవడం ఎట్లు చర్చ సందర్భంలో పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

సమ్మెపట్ల విరుద్ధమైనదనీ, ఆ కాలానికి జీతం ఇచ్చే ప్రసక్తిలేదనీ ప్రభుత్వం ఆది నుండే చెబుతూ వచ్చినదని ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు.

అసలు ప్రభుత్వం అధర్మంగా వ్యవహరిస్తే తప్ప జీతాల చెల్లింపునకు ఇతర సంఘాలను ఆదేశించాలరని తీర్మానంపై చర్చ ప్రారంభిస్తూ శ్రీ డి సూర్యప్రకాశ్ రెడ్డి (జనసం) అన్నారు.

ఎన్.జి.వోలు ఒప్పందం కుదుర్చుకుని సమ్మె విరమించుకోవలసిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించినదనీ, సమ్మె కాలానికి జీతం ఇవ్వాలని శ్రీ వి వి రాఘవాచారి అన్నారు.

ప్రజలకు నిజమైన విధేయులని చెప్పి కొంతమందికి లాభం కలిగజేసారు నుమారు 98 శాతం మంది ఉద్యోగులు విధేయులు లేదని పరిగణించిన తరువాత ఇక వారితో ప్రభుత్వ కార్యక్రమాలను ఎలా నిర్వహించగలరని ఆయన విమర్శించారు.

తరువాత పోలీస్ కాల్పులలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు పెన్షన్ చెల్లించాలని కూడా శ్రీ రాఘవాచారి కోరారు.

ప్రభుత్వం చేయగలిగినంతవరకూ చేసినందుకు శ కిలికిమించి ఏమీ చేయజాలదనీ ఆర్థిక మంత్రి అన్నారు.

1956 నుండి ఉద్యోగులకు ఏ విధంగా లాభం కలిగజేసినదీ వివరిస్తూ నమ్మకం ప్రభుత్వ బాధ్యతలేదని ఆయన చెప్పారు.

చర్చలకు కూడా ఎన్నడూ నిరాకరించలేదని ఆయన చెప్పారు.

సెలవులు అంశం కొలవడానికి పూర్వమే నమ్మ ప్రారంభమైనందువల్ల అనుబంధాల సెలవులు వచ్చినాయని పాఠ్యాయులకు జీతం ఇవ్వలేదని ఆయన చెప్పారు.

అధ్యాపకులు కాలేజీ ఎన్.జి.వోలు అడగారు దానికి ప్రభుత్వం సమ్మతించినది వేతనాలలో కేంద్ర పద్ధతిలో పరిష్కరించడానికి అధికారులతో ఒక కమిటీని నియమించాలని నిర్ణయం జరిగినదని ఆర్థిక మంత్రి వివరించారు.

ఆ తరువాత తీర్మానాన్ని వోటింగ్‌కు పెట్టగా వీగిపోయినది.

విధాన పరిషత్ తిరిగి ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశమవుతుంది.

ఆ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీయుతులు ఎన్ కోదేశ్వరరావు, ఎ. జోసెఫ్, వి రాజగోపాలనాయుడు, కె ఎల్ సోమచంద్ర, జి. ముత్యారెడ్డి, గిరిధరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రముఖ కవి జాషువా అస్తమయం

విజయవాడ, జూలై 24 (యు.ఎన్.ఐ) ప్రముఖ తెలుగు కవి శ్రీ కాటూరి వేంకటనారాయణ గుంటూరులోని ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు.

తెలుగు సాహిత్యానికి ఎనలని సేవచేసినందుకు ఆయనకు రాష్ట్రపతి "పద్మభూషణ్" అవార్డు ఇచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు "కళాప్రపూర్ణ" బిరుదు ఇచ్చారు.

వర్షయర్ కవి పరదేసి ఏయస్‌లు జీవితాన్ని తీసుకున్న వారిని "పిరదోసి" అనే కావ్యం ఆయన రచనలలో ఒకటి.

శ్రీ జాషువాకు ముగురు కుమారులు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు.

సమితిలో చైనా సభ్యత్వానికి త్వరలో అగ్రరాజ్యాల ముప్పు

జపాన్ విదేశాంగమంత్రి ఆశాభావం

టోక్యో, జూలై 24 (ఎ పి)

తైవాన్ సభ్యత్వాన్ని కొనసాగిస్తూనే చైనాకు సభ్యత్వం కల్పించాలనే సూచనను అమెరికా త్వరలోనే అంగీకరించగలదని విశ్వసిస్తున్నట్టు జపాన్ విదేశాంగ శాఖ మంత్రి కిమురా నిన్న అన్నారు.

భద్రతామండలిలో చైనాకు సభ్యత్వం కల్పించే విషయంపై అమెరికా త్వరలో నిర్ణయం తీసుకోవచ్చునని కూడా ఆయన అన్నారు.

తెలంగాణాకు ప్రత్యేక పి. సి. సి. ప్రతిపాదనపై పార్టీ సభ్యుల వ్యతిరేకత

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 24

తెలంగాణా సమస్య పరిష్కారానికి సమైక్య ఆంధ్రప్రదేశ్ కొనసాగింపు ప్రాతిపదికగా ఉండాలని తెలంగాణ ప్రాంతానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు స్పష్టీకరించారు.

ఎ పి సి సి అధ్యక్షుడు శ్రీ వి నరసారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ అభిప్రాయం వెలిబుచ్చినట్టు పి. సి సి కార్యదర్శి శ్రీ జైపాల్ రెడ్డి పత్రికా విలేకరులకు చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రధోరణిని విడనాడాలని వారు నొక్కి చెప్పినట్టు ఆయన తెలిపారు.

అధిష్ఠాన వర్గానికి తమ అభిప్రాయాలను తెలపడానికి ఒక ప్రతినిధివర్గాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళడానికి సమావేశం శ్రీ పి వి నరసింహారావుకు అధికారమిచ్చినట్టు కూడా ఆయన తెలిపారు.

తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక పి. సి. సి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను వారు సమర్థించారు లేకత తెలిపారు.

చొక్కారావు వ్యాఖ్య

ప్రధాని అత్యున్నత స్థాయిలో వ్యవహారాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు తెలంగాణ సమస్య పరిష్కారానికి వరతులు విధించడం సరిగదని తెలంగాణ ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ జి చొక్కారావు నేడక్కడ వ్యాఖ్యానించారు.

ప్రధాని ఏ నిర్ణయం చేసినా మనం అంగీకరించవలసిన బాధ్యత కదా అని ఆయన అన్నారు.

సురాపానం సర్వరోగ నివారిణి

మద్రాసు, జూలై 24 (యు ఎన్.ఐ) తీపికలు సర్వరోగ నివారణకు తమిళనాడు ఆరోగ్యమంత్రి శ్రీ కె అంబజగన్ ఈ విషయం వెల్లడించారు.

తీపి కలుపు క్రమంతప్పక కండ సేవిస్తే అనేక రోగాలు నయమవుతాయని అనేకమంది విశ్వసిస్తారని ఆయన చెప్పారు.

అయితే తీపికలు సర్వరోగనివారిణి అని చెప్పకుండటంవల్ల దానిని అన్నిరకాలలోని రోగులందరికీ సరఫరా చేయాలని డి. ఎం కె శాసన సభ్యుడు శ్రీ పి మలైచామి చేసిన సూచనను ఆయన తిరస్కరించారు.

నిక్సన్ చైనా పర్యటన సంకల్పం పట్ల సాదత్ హర్షం

కైరో, జూలై 24 (పిటిఐ.)

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చైనా సందర్శన సంకల్పం పట్ల ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ హర్షం ప్రకటించారు.

ఆయన పర్యటన కేవలం ఎన్నికల ఎత్తుగడ కాకుండా ఉండాలని కోరుకుంటున్నామని నిన్న అరబ్ సోషలిస్ట్ యూనియన్ సభలో మాట్లాడుతూ ఆయన అన్నారు.

నాలుగు సూత్రాల ప్రాతిపదికపై ఢిల్లీలో చెన్నారెడ్డి రాజీ చర్చలు

72 ఎన్నికల తర్వాత రాష్ట్ర నాయకత్వంలో మార్పునకు నిర్దిష్ట హామీ లేదు

న్యూఢిల్లీ, జూలై 24 (యుఎన్ఐ)

తెలంగాణ సమస్యకు సంబంధించిన పరిణామాలు, రాజకీయాలు రెండింటికీ పరిష్కారంగా నాలుగు సూత్రాలతో పరిష్కారమార్గాన్ని గుర్తించి తెలంగాణ ప్రజాసమితి చర్చల్లో డాక్టర్ చెన్నారెడ్డి ఇక్కడ కేంద్రనాయకులతో సమాలోచనలు సాగిస్తున్నారు.

డాక్టర్ రెడ్డి హోటళ్ళు సమావేశాలు జరిపి ఇంటికి వస్తే కొద్ది సేపు చర్చలు జరిపారు. పార్లమెంట్ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంను ఆయన ఇదివరకే కలుసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను ఆయన ఇంకా కలుసుకోలేదు.

కొత్త పరిష్కార సూచనలలో రాష్ట్ర నాయకత్వ వ్యవహారం ప్రధాని నిర్ణయానికి వదలివేయాలన్నదొకటి.

కొత్త పరిష్కారం అనంతరం లేకుండా రాష్ట్రపతి తత్వంలో మార్పులు చేయడం ద్వారా జిల్లాలు, అభివృద్ధి ప్రణాళికలు తెలంగాణ ప్రాంతీయ సంఘానికి విశేషాధికారాలు కల్పించడం సంఘస్థానాలను విరివిగా అమలు చేయడం చేయడం.

తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక పి.సి.సి, ప్రత్యేక ఎలక్షన్ కమిటీ ఏర్పాటుచేయడం అందులో తెలంగాణ ప్రజాసమితి నుండి నలుగురు సభ్యులు, అధికార కాంగ్రెస్ పార్టీనుండి ముగ్గురు సభ్యులు తీసుకోవడం.

1972 ఎన్నికలలో ప్రజాసమితి వరకు పార్టీ అభ్యర్థుల ఎంపికలో అధికప్రాధాన్యం ప్రాధాన్యత కలిగేటు చేయడానికి కూడా నిర్ణయాలలో పాలు పంచుకున్నారు.

డాక్టర్ రెడ్డి తన వాదనలపై తన అభిప్రాయాలను వెల్లడి చేయలేదు అయితే వాటిలోంచి తుదిరూపం రాలేదు.

ఆంధ్ర రాజకీయ భవితవ్యం విషయంలో కేంద్ర నాయకులు ఏమాలోచిస్తున్నారో స్పష్టంగా చెప్పారని టి పి ఎస్ నాయకులు కోరుకుంటున్నారు.

అంటే 1972 ఎన్నికలతర్వాత రాష్ట్ర నాయకత్వం కొత్తవ్యక్తికి అప్పగించగలమని కేంద్ర నాయకులు హామీ ఇవ్వాలని వారు కోరుకుంటున్నారన్నమాట. కేంద్ర నాయకులు ఈ హామీ ఇంకా ఇవ్వలేదు.

డాక్టర్ రెడ్డి ఒకటి రెండు రోజులలో ప్రధానిని కలుసుకుంటారు.

నేపాల్‌లో విద్యార్థి నాయకుల అరెస్టు

ఖాట్మాండు, జూలై 24 (పిటిఐ)

ఎన్నికల నియమావళిని పాటించండి అంటూ ఎందరో విద్యార్థి నాయకులు సోమవారం నిరసనగా ఆందోళన జరిపిన విద్యార్థుల నాయకులను భద్రతా చట్టంక్రింద నేపాల్ ప్రభుత్వం అరెస్టు చేసినది.

ఎన్నికల ప్రణాళికలో రాజ్యాంగాన్ని విమర్శించారని కారణంపై ఇటీవల అనుమతించిన ప్రమాణ స్వీకారం చేయించడానికి నిరాకరించారు.

దానిపై తీవ్రమైన ఆందోళన జరగగా మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసారు.

సమితి పరిశీలకుల నియామక సూచనకు బంగ్లాదేశ్ నిరాకరణ

ముజీబ్‌నగర్, జూలై 24 (పిటిఐ)

బంగ్లాదేశ్ నుండి పోయే సేనలు చెదిరిగనప్పుడే శరణార్థులు స్వదేశం తిరగి వచ్చే అవకాశం ఉందని కాబట్టి ఆక్రమిత బంగ్లాదేశ్ సరిహద్దులలో సమితి పరిశీలకులను నియమించాలనే సంకల్పాన్ని విడనాడకపోతేనే ఐక్యరాజ్యసమితికి బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి మస్తోక్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

సరిహద్దులలో సమితి పరిశీలకులను నియోగించాలనే ప్రతిపాదనను తిరస్కరిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేసారు.

బంగ్లాదేశ్‌లోకి శరణార్థుల రాకను నిరోధించడానికి ఐక్యరాజ్యసమితి ఆయన సూచించారు.

బంగ్లాదేశ్ పై ప్రకటన ప్రచురణకు కైరో పత్రిక నిరాకరణ

కైరో, జూలై 24 (పిటిఐ)

బంగ్లాదేశ్ దుర్భర పరిస్థితిని వివరిస్తూ అక్షరాలకు సమాయం చేయాలనే విజ్ఞప్తితో కూడిన అప్పీలుతో మండుకు నిరాకరించినది.

భారతీయ మేధావులు పంపిన ఆ ప్రకటనను సెన్సార్ చేయించినవల్ల ప్రచురించలేకపోయినట్లు "అల్ అహ్రామ్" అనే ఆ పత్రిక తెలిపినది.

నాగర్వాలా కేసులో ఊర్మిశేష్ రూ ఉరిఖైదు కొట్టివేత

న్యూఢిల్లీ, జూలై 24 (యు ఎన్ ఐ)

స్టేట్ బ్యాంక్ మోసంకేసులో ఆర్ ఎన్, నాగర్వాలాకు విధించిన శిక్ష చట్టసమ్మతంకాదని శ్రీ ఊర్మిశేష్ రూ వెలువరుస్తున్న తీర్పు ఇక్కడ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి ఎన్ సఫీర్ నిన్న కొట్టివేశారు.

నాగర్వాలా వెలువరిస్తున్న అప్పీలులో ఈ దరఖాస్తులోని ఆరోపణలన్నింటినీ విని, అప్పీలుకు కోర్టు తిరిగి విచారణకు ఉత్తర్వు లేనిదికనుక దరఖాస్తు వీగిపోయినదని హైకోర్టు అభిప్రాయపడినది.

అన్నామలైలో విద్యార్థులు పోలీసుల మధ్య ఘర్షణ

అన్నామలై నగర్, జూలై 24 (పిటిఐ)

అన్నామలై విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం పారంభం కావడానికి కొద్దిసేపు ముందు యూనివర్శిటీ ఆవరణలో పోలీసులకు విద్యార్థులకు మధ్య నిన్న జరిగిన సంఘర్షణలలో 25 మంది విద్యార్థులు ఒక ఆంబులెన్సుతో సహా 20 మంది పోలీసులు గాయపడినారు.

అంతకుముందు పోలీసుల విద్యార్థులపై లాఠీచార్జి జరిపారు. పోలీసులు యూనివర్శిటీ ఆవరణలో విద్యార్థులపై లాఠీచార్జి జరపడం ఈ విశ్వవిద్యాలయ చరిత్రలో ఇదే ప్రథమం. పోలీసులు విద్యార్థులను వెంటాడుతూ హాస్టల్ రూములలో ప్రవేశించినట్లు తెలిసింది. శ్రీనివాస శాస్త్రి హాల్ వద్ద విద్యార్థులు రాళ్ళు రువ్వడంతో పోలీసులు లాఠీచార్జి జరిపారని తెలిసింది.

పోలీసులు - విద్యార్థులమధ్య జరిగిన సంఘర్షణపై న్యాయవిచారణ జరిపించేందుకు తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది హైకోర్టు న్యాయమూర్తి ఒకరు విచారణ జరుపుతారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ వి ఆర్ నెడంచెలియన్ చెప్పారు.

ఎడ్వర్డ్ కెన్నెడీపై అమెరికా విదేశాంగ శాఖ ఆగ్రహం

వాషింగ్టన్, జూలై 24 (రాయిటర్)

దౌత్యవర్గాలనుండి వచ్చే రహస్యసమాచారాన్ని టెలిగ్రామును బహిరంగపరచడం కొనసాగించే పక్షంలో పాకిస్తాన్‌సహాయక సమన్వయకర్త తనతో సహకరించడంలో మని అమెరికా విదేశాంగశాఖ సెనేటర్ ఎడ్వర్డ్ కెన్నెడీని హెచ్చరించినది.

సెనేట్‌లో పరిణామాలు న్యాయవ్యవహారాల ఉపసంఘం ముందు నిన్న అమెరికా అధికారులు సాక్ష్యం ఇవ్వవలసి వచ్చినప్పుడు తూర్పు పాకిస్తాన్‌లో తీవ్రపరిణామం జరగనున్నదని హెచ్చరిస్తూ పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి పంపిన టెలిగ్రామ్‌ను గూర్చి సెనేటర్ కెన్నెడీ నిన్న వెల్లడించిన విషయం పాఠకులకు విదితమే.

విదేశాంగశాఖ అధికార ప్రతినిధి బారెస్ బ్లేకు విలేకరులతో మాట్లాడుతూ, కెన్నెడీకి యీ టెలిగ్రామ్ ఎలా అందినదో తెలియదన్నారు.

ఏమయినప్పటికీ నమ్మకాన్ని కమిటీ చైర్మన్ దుర్వినియోగం చేస్తుంటే ఇక తూర్పు పాకిస్తాన్‌లోని మానవతా సమస్యలపై సర్వాంతర్గతమైన చర్చలు కొనసాగించలేమని ఆయన అన్నారు.

ఈ విధంగా దౌత్యాధికారులు పంపిన సందేశాలు బహిరంగపరచినట్లయితే ఇక వారు పంపే రహస్య సందేశాలకు భద్రత లేదని భావించి అసలు పరిస్థితి తెలుపకపోయే ప్రమాదమున్నదని బ్లేక్ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితి గూర్చి అమెరికా విదేశాంగ శాఖ ఉన్నదున్నట్టుగా చెప్పడంలేదని పరిస్థితి తీవ్రతను తగ్గించి చెబుతున్నదని వస్తున్న ఆరోపణలలో నిజంలేదని బ్లేక్ అన్నారు.

పోలీసు శిక్షణ బృందాన్ని తూర్పు బెంగాల్‌కు పంపే యోచన లేదని కూడా ఆయన చెప్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
తపు బ్రాంచీని
(సికింద్రాబాద్)
హిమ్మత్‌నగర్‌లో
(దక్షిణ మధ్యరైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ భవనం)
30-7-1971
న తేదీన
ప్రారంభిస్తున్నారని తెలుపుటకు సంతోషిస్తున్నారు
ఎస్. కె. దత్త
జనరల్ మేనేజర్

పంచాంగం

ఆదివారం జూలై 25

నవ నీతీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర శ్రావణ శుక్ల తదియ సాయంత్రం గం 5-22 నిముల వరకు తదుపరి చవితి మరి సాయంత్రం గం 4-05 నిముల వరకు తర్వాత పుష్య నక్షత్రం రాత్రి గం 12-51 నిముల నుండి గం. 4-42 నిముల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్వీకృతులేవనకు, క్షౌరాంగ సంబంధ విషయములకు, గృహప్రవేశ యందు మార్పులకు, వ్యాపార సంబంధ విషయములకు శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు, గృహములు, భూములు కొనుగోలు చేయుటకు ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవనకు బహిరంగ సభలకు శుభము

వ్యాపార రంగం:- వెండి బంగారములు, సోకులు, షేర్లు ధర హెచ్చును మూనెలు, మూనెగింజలు, వ్రతి జనవరి, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, 25 జూలై 1971

గమ్యాన్ని విస్మరించిన మార్గాలు

తెలుగు పాఠ్య గ్రంథాలలో వాడిన పారిభాషిక పదజాలం గురించి రాష్ట్ర విధాన సభలో విమర్శలు రావడంలో ఆశ్చర్యం లేదు ఆ పాఠ్య గ్రంథాలలో ప్రభుయిష్టంగా ఉంటే ఉండవచ్చు లేవని మంత్రిగారు వివరించారు. అది వేరే విషయం సభ్యులు కొన్ని ఉదాహరణలు కూడా పేర్కొన్నారు. వాడిన మాటలు సరియైన అర్థాన్ని ఇవ్వడం లేదన్నారు. అందరికీ అర్థమైన భాషలో ఉన్న "సిటిబుడ్డి" అనేమాట కొందరికి నచ్చలేదు. అది జనానికి అర్థం కాదన్నారు. అలాగే సంస్కృత పదాల వాడకం మరికొందరికి నచ్చలేదు. రాజస్వం అన్నమాట తెలుగేనా అని కొందరు ప్రశ్నించారు ఆమాట ఎవరికి అర్థమవుతుందన్నారు.

వాడిన మాటలు వీలైనంత వరకు మూలంలో ఉన్నమాటకు దగ్గరగా ఉంటూ, అర్థమయ్యేట్టుగా, ఉండేటట్టు ప్రయత్నించడం జరిగిందని మంత్రిగారు సమర్థించారు. అంటే ఎబ్బెట్టుగా ఉంటుందేమో కాని ఈ మూడురకాల అభిప్రాయాలూ యథార్థ మెనవే సంధి దశలో ఈ పరిస్థితి అనివార్యం

ఒక పద్ధతికి అలవాటు పడిపోయిన తర్వాత దానికి భిన్నమైనది ఎదురయ్యే సరికి అందరికీ అసంతృప్తిగానే ఉంటుంది. మళ్ళీ కొత్తపద్ధతి అలవాటు అయేవరకు ఈ అసంతృప్తిని అనుభవించక తప్పదు. అయితే ఎప్పటికప్పుడు పునర్విమర్శచేసుకుంటూ వస్తువును మెరగుపరచుకుంటూ పోవలసినదే.

పాలనా వ్యవస్థలన్నిటిలోకి ప్రజాస్వామిక పాలనా విధానం ఉత్తమమైనదని భావించి దానిని చేపటాము భాషా రాష్ట్రాలు, సామాన్యుని భాషలో పరిపాలనా నిర్వహణ అనే విధానాలు స్వీకరించాము. ప్రజల భాషలో పరిపాలన సాగినప్పుడు కాని ప్రజాస్వామ్యానికి సార్థకత ఏర్పడదు సిద్ధాంతరీత్యా యీ వాదాన్ని అంతా అంగీకరిస్తారు. అయితే ఆచరణలోకి వచ్చేసరికి చాలా మందికి అనుమానాలు ఉన్నాయి. స్వార్థాలు ఉన్నాయన్నా తప్పులేదేమో.

భాష విద్య విజ్ఞానం అనేవన్నీ ఈ రోజులలో డబ్బుగా మార్చుకోడానికి ఎంతమేరకు వీలవుతుందన్న దృష్టితోనే పరిశీలింపబడుతున్నాయి. ప్రాంతీయ భాషలలో విద్యాబోధనను వ్యతిరేకించడం జరుగుతున్నదంటే దానికి ఇదే కారణం ప్రాంతీయ భాషలలో పాలనా నిర్వహణను వ్యతిరేకిస్తున్నవారి కారణం కూడా ఇదే.

ప్రాంతీయ భాషలలో మనకు అవసరమైనంత విజ్ఞానం లేదన్నది ఇటువంటి వారు చేప్పే అభ్యంతరాలలో మొదటిది. ప్రపంచం వైజ్ఞానికంగా, సాంకేతికంగా చాలా ముందుకు వెళ్ళిపోయిందనీ. ఈనాడు మనం సంకుచిత భాషాభిమానం కోసం ప్రాకులాడితే శాశ్వతంగా వెనుకబడిపోతామని వీరి హెచ్చరిక.

మరి విజ్ఞాన శాస్త్రాలను, సాంకేతికవిషయాలను మన భాషలలోకి తర్జుమా చేసుకుందామంటే ఆ ప్రయత్నమూ వారికి నచ్చదు. తర్జుమా మూలం కాలేదు పైగా మన భాష ఆ శాస్త్రాన్ని చెప్ప గలిగినంత అభివృద్ధి భెందలేదన్న అభ్యంతరంకూడా వస్తుంది. నూతన పారిభాషిక పదజాలం సృష్టిస్తే అలవాటులేని చెవికి ఎబ్బెట్టుగానే ఉంటుంది. సృష్టించకపోతే పని సాగదు

ఈ పదజాలం అంతా సృష్టించి. గ్రంథాలుసిద్ధపరచి, విద్యార్థులకు వారి మాతృభాషలోనే బోధన గరిపినా చివరికి వారికి ఉద్యోగావకాశాలు లభించవన్న విమర్శ ఎదురవుతుంది. ఈ భాషా ప్రాంతంలో తప్ప వారు ఇతర ప్రాంతాలలో చెల్లుబాటు కాలేదు. ఈ ప్రాంతంలో కూడా ప్రభుత్వం ఒక్కటే ప్రాంతీయ భాషలలో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికి ఉద్యోగాలు ఇచ్చినంత మాత్రాన సమస్య పరిష్కారంకాదు. మంచివేతనాలు, అనేక సౌకర్యాలు కల పండంటి ఉద్యోగాలన్నీ ప్రైవేట్ రంగంలో ఉంటాయి. ప్రైవేట్ రంగం చాలా వరకు ఈ భాషా ప్రాంతం వారి చేతులలో లేదు. గనుక అటువంటిఉద్యోగాలకు మనవారంతా అనర్హులవుతారనే ఆందోళన ఎదురవుతుంది.

ఇవన్నీ నిష్కారణమైన ఆందోళనలు. భయాలుకావు. జీవిత సత్యాలు. ఇందులో చాలాభాగం మనవారు ఈనాడు కూడా అనుభవిస్తూనే ఉన్నారు బోధనాభాష మారిన తర్వాత మరికొంచెం ఇబ్బంది కలుగవచ్చు. కలగుతుంది. స్వభాషాభిమానం పేరుతో త్యాగం చేయాలనడం ఎవరికీ నచ్చదు. నిజమే.

కాని ఎంతసేపూ సద్యఃఫలితాలపైనే దృష్టినికేంద్రీకరించడం వాంఛనీయమా? ప్రాంతీయ భాషలలో చదువుకున్నంత మాత్రాన రాష్ట్రేతర ప్రాంతాలలో ఉద్యోగాలు దొరకవనుకుంటే ఇప్పుడు రాష్ట్రేతర ప్రాంతాలలో ఉద్యోగాలు సంపాదించగలుగుతున్న వారి శాతమెంత?

ఈనాడు మనదేశంలో పాఠ్య ప్రణాళికలో భాగంగా ఫ్రెంచి, జర్మన్, రష్యన్, చెక్ అదిగాగల భాషలునేర్చే ఏర్పాటు లేదు. కాని విడిగా ఆభాషలను నేర్చుకుని విదేశాలలో ఉద్యోగాలుచేస్తున్న తెలుగువారు ఎందరో ఉన్నారు. కేవలం ఇంగ్లీషు వచ్చినంత మాత్రాన లభించే ఉద్యోగాలు కావవి. ఇటువంటి ఉదాహరణలున్నాయి. ఉద్యోగాలకైనా, ఉన్నత విద్యకైనా పరిశోధనా వ్యాసంగానికైనా అవసరమైన విదేశీ భాషలు ఆయా వ్యక్తులు ఎప్పుడూ నేర్చుకోవచ్చు.

ఇక రాష్ట్రంలోని ప్రైవేట్ కంపెనీలలోఉద్యోగాలసమస్యను గుజరాత్ రాష్ట్రం చాలావరకు పరిష్కరించినది. ఆ పద్ధతినే మన రాష్ట్రంలోనూ అవలంబించవచ్చు. అంతేకాని ఏది ముందు అనే చర్చలో పడటం భావ్యం కాదు. వాంఛనీయమూకాదు. యథాతథస్థితిని కొనసాగించడమనే అలవాటు లాభదాయకమూ కాదు.

మార్పు అవసరమా లేదా అన్నవిషయం గట్టిగాతేల్చుకుంటే భాషలో లోపాలు, మార్గంలోపొరపాట్లను ఎప్పుడైనా దిద్దుకోవచ్చు. ఇప్పటికే ఎంతో కాలయాపన అయినది. ఎప్పటికప్పుడు విధానాలను మార్చుకుంటూ అగమ్యస్థితిలో పడటంకన్న తప్పులుచేస్తూ అయినా గమ్యంవైపు పురోగమిస్తూ ఉంటే అన్నీ సర్దుబాటు చేసుకోగలిగిన నాటికి గమ్యస్థానానికి చేరువగా ఉంటామన్నది మరవరాదు.

ప్రజాసమితి వైఖరిలో మార్పుపై ముఖ్యమంత్రి హర్షం

(15 వ పేజీ తరువాయి)

నిధుల వినియోగం 97.8 శాతం అని ఆయన వివరించారు

కొందరు వ్రతిపక్ష సభ్యులు ఆరోపించినటుగా "తెలంగాణాలో ఏమీ చేయలేదనటం" సరికాదని ఆయన అన్నారు

గంటసేపు సాగిన ప్రసంగంలో అధిక భాగం తెలంగాణా అభివృద్ధికై ఇటీవలి కాలంలో జరిగిన కృషిని, ఆయన వివరించారు రాష్ట్రంలోని తదితర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను గురించికూడా ఆయన తెలిపారు

భార్గ కమిటీ సిఫార్సుల త్రోసివేత ప్రసక్తి లేదు

భార్గవ కమిటీ సిఫార్సులను సిరాకరించే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు నిమిత్తం 50 కోట్ల రూపాయల సహాయానికై కేంద్రాన్ని కోరామనీ. ఆ ప్రాజెక్టు క్రింద 2 లక్షల 6 వేల ఎకరాలకు నీటి సరఫరాకు 45 కోట్ల రూపాయలు అవసరం కాగలవని ఆయన అన్నారు

పోచంపాడు ప్రాజెక్టుకు ప్రజాపాలిలో కేటాయించిన 50 కోట్ల రూపాయలు, కాకి అదనంగా 10 కోటి రూపాయలు అవసరమని 6 కోటి రూపాయిల ఖర్చుచేయడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం అంగీకరించిందని మిగిలిన మొత్తం కేంద్రంనుండి సంపాదించగలమనీ ఆయన అన్నారు.

తెలంగాణాభివృద్ధిని సరక్షణం చేయవన్న అనుమానాన్ని తొగించడానికి ఈ ప్రాంతం సాధించిన అభివృద్ధిని వివరించే గణాంక సమాచారాన్ని ముఖ్యమంత్రి ఉదహరించారు

రాష్ట్రంలో మొత్తం 828 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించగా తెలంగాణా ప్రాంతంలో 8600 గ్రామాలు విద్యుదీకరణ జరగినగని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మొత్తం 1.86 900 రైతు సెటకు విద్యుచ్ఛక్తి సౌకర్యంకలిగించగా అందులో 78 580 తెలంగాణాకు 61 695 రాయలసీమకు 51938 సంస్థలకు చెందినవని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ నుండి ఎడమ, కుడి కాల్వల క్రింద మొత్తం 10 లక్షల ఎకరాలకు నీరు లభించినదనీ, ఎడమకాల్వల క్రింద భూమి పూర్తిగా మగాణికాగా, కుడి కాల్వ క్రింద భూములు మాగాణి సేకరిచినదని పాయంకల మెట్టభూములుగా ఉన్నాయని ఆయన తెలిపారు.

గెడేవన్ తుది జాబితాను రూపొందించడం సత్వరీకరణంగా సాగుతున్నదని ఆయన అన్నారు.

రాయలసీమ అభివృద్ధిబోర్డు

రాయలసీమ అభివృద్ధి బోర్డు పని చేసున్నతీరువల్ల సంతృప్తి వ్యక్తపరిస్తూ "అనధికార పార్టీలు, గ్రూపులకు అతీతంగా పని చేస్తున్నది. ఆ సంస్థకు చట్టబద్ధమైన అధికారాలు కోరటం, తరోగామి చర్య" అని ఆయన అన్నారు

రాయలసీమ అభివృద్ధికి ఏటా కేటాయించే 4 కోట్లరూపాయలుకాక ఆ ప్రాంతానికి శీఘ్రగతిన అమలు జరిగే కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను వివరించేయడం జరిగింది. ఆ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు

తీరమండలంలోని వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి నిధిని 2 కోట నుండి 3 కోట్లకు పెంచాలని ప్రభుత్వంనిర్ణయించినటు ఆయన పేర్కొన్నారు

బడుగు వర్గాల సముద్ధరణకు గైకొంటున్న కొన్ని చర్యల వివరాలను తెలుపుతూ ఆ వర్గాలకు సాంఘిక న్యాయం దేశూర్ డానికి సాధ్యమైన ప్రతి చర్య ప్రభుత్వం గైకొనగలదని సభకు ఆయన హామీ ఇచ్చారు

వ్యవసాయ దారులకు బ్యాంకుల రుణాలు

జాతి పరమైన బ్యాంకుల విషయం ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ దారులకు ఆ బ్యాంకులనుండి 34 కోట్ల రూపాయల స్వల్పకాల రుణాల రూపంలో 84కోట్లరూపాయలు, మధ్యమకాల పరిమితి రుణాల క్రింద 11 కోట్ల రూపాయలు లభించినదని ఆయన అన్నారు

ఇది చాలా సంతోషకరం లేదని అంగీకరిస్తూ చేతివృత్తులవారు చిన్న రైతులు. స్వతంత్ర జీవనోపాధి కల్పించు కొన్నవారు, నిరుద్యోగులైన వారికి బ్యాంకులనుండి రుణాలు లభించాలని ఆయన అన్నారు అవసరం ఉన్న వారికి ఇతోధికంగా రుణసహాయం లభింపచేయడానికి ప్రభుత్వంసాయకులు కృషి చేస్తున్నదని ఈ విషయం చర్చించే నిమిత్తం వచ్చేనెల 4వ తేదిన ఒక సమావేశం జరగనున్నదని ఆయన పేర్కొన్నారు

తెలాపాంతాలలో మురుగునీటి పారుదల పథకాలక్రింద 28 కోట్లరూపాయలు ఖర్చు అగగలదని తొలిఅంచనాకాగా ఇప్పుడది 45 కోట్లు అగగదని. ఇంకా ఈ అంచనా పెరగవచ్చునని ఆయనఅన్నారు.

ఈ పథకం క్రింద ఇప్పటికి 8 కోట్ల 70 లక్ష రూపాయలు ఖర్చు అయినదనీ, టెక్నాలజీకి సంబంధించిన సలహాలు కొందరు అవలంబించి నట్లు అవి రైతులకే హానికారమని ఆయన అన్నారు

ఈ పథకం నిమిత్తం 2 కోట రూపాయలు గణాన్ని జీవితబీమా కార్పొరేషన్‌ను కోరామనీ త్వరలో కోటి రూపాయలైనా లభించగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి రేట్ల హెచ్చింపునకు సమర్థన

విద్యుచ్ఛక్తి రేట్లను హెచ్చింపాలన్న నిర్ణయాన్ని సమర్థిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లోని రేటు కన్నా కొన్ని ఇతర రాష్ట్రాలలో హెచ్చుగా ఉన్నదని మరికొన్ని రాష్ట్రాలలో రేటు తక్కువగా ఉండవచ్చునని. ఇనీషిగ్యారంటీ వరకు తొలగించే పథకంలో రేట్లలో స్వల్పంగా హెచ్చించవచ్చునని తనకు కొన్ని సలహాలు అందినవనీ ఆయన అన్నారు

ధరల పెరుగుదల దృష్ట్యా రేట్ల హెచ్చింపు అవసరమైనదనీ ప్రభుత్వం తలపెట్టిన ఈ హెచ్చింపు లోగడ అందిన విజ్ఞాపనలకు అనుగుణంగానే ఉన్నదనీ ఆయన అన్నారు

రాష్ట్రంలో అణువిద్యుత్ కేంద్రానికై అభ్యర్థన

రాష్ట్రంలో అణువిద్యుత్కేంద్రం స్థాపనకై కేంద్ర ప్రభుత్వం ప్రధానికిలేఖ వ్రాసినదని ఆయన అన్నారు కొత్తగా మరో అణువిద్యుత్కేంద్రం ఏర్పాటు గురించి కేంద్రం యోచిస్తున్నట్టు తెలుసుకున్నదనీ, ఆయన అన్నారు రాష్ట్రంలో అణువిద్యుత్కేంద్రాన్ని నెలకొల్పవలసిందని కేంద్రాన్ని అభ్యర్థిస్తూ ప్రస్తుత సమావేశాలు ముగిసేలోగా రాష్ట్రవిధాన సభ వీలైతే తీర్మానాన్ని ఆమోదించవచ్చునని ఆయన అన్నారు

పరీక్షల రద్దు నిర్ణయం

7 1 తరగతుల విషయంలో మినహా మిగిలిన తరగతులకు ఉత్తీర్ణత పరీక్షలను రద్దు చేయాలన్న నిర్ణయాన్ని సమర్థిస్తూ పరీక్షలనురద్దుచేయలేదు, డిటెన్షన్ (తప్పించడం)ను మాత్రమే రద్దుచేశాం అని ఆయన అన్నారు

ఇదేదో ప్రభుత్వం హఠాత్తుగా గైకొన్న నిర్ణయం కాదని విద్యాకమిషన్ పలువురు ప్రముఖ విద్యావేత్తలు ఇదివరకే సిఫార్సు చేసారని ఆయన అన్నారు. ఈ నిర్ణయాన్ని జాగ్రత్తగా అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలేవీ గైకొనలేదని విమర్శించారు

తెలంగాణా సమస్యలేవలం ఆర్థిక సమస్య మాత్రమేనని కేంద్రంలోను రాష్ట్రంలోను ప్రజలవారు భావిస్తున్నారు. ఇది ఆర్థిక సమస్య మాత్రమేకాదు రాజకీయ సమస్యకూడా ప్రభుత్వోద్యోగులకు జరిగిన అన్యాయం, వారికోర్కెలుకూడా యీ సమస్యకు ఒక కారణమేనని ఆయన అన్నారు

ఆంధ్రా అధికారులు ఇచ్చిన అంకెల ఆధారంగానే తెలంగాణా మిగులు నిధులు 107 కోట్లు ఉండాలని ప్రాంతీయసంఘం నిర్ణయించినది భారత కమిటి నివేదికను తాము ఆమోదించాలమని ఆయన అన్నారు

తెలంగాణా అభివృద్ధికి ప్రతి సంవత్సరం ప్రభుత్వం 4 కోట్ల రూపాయలు ఇస్తున్నది దీనిని తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక గ్రాంటు అనడం "అవమానం" అని ఆయన అన్నారు

ఈ తొమ్మిది కోట్ల రూపాయలతో తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక పథకాన్ని దేనినీ ఇవటలేదన్నారు

తెలంగాణా అభివృద్ధికి ఏర్పాటుచేసిన ఉన్నతాధికార సంఘం వద్దనవచ్చిన ప్రయోజనాలేమిటో అనేందికి కాని ప్రాంతీయ సమానతకు కాని తెలుపలేదు ఉద్యోగిమిటి సమావేశానికి హాజరైన తెలంగాణా మంత్రుల సంఖ్యను బట్టి తెలంగాణా పట్ల వారి చెత్త శ్రద్ధ ఉన్నదో తెలుస్తున్నదని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు

ఉన్నతాధికార సంఘమూ ప్రభుత్వోద్యోగులనుండి వచ్చిన 8811 విజ్ఞాపనలలోను 14 నెలల కాలంలో 2867 కేసులను పరిష్కరించినదనీ. యీ లెఖనుచూసి యీ కేసులన్ని పరిష్కారం కావడానికి చాలకాలం పట్టవచ్చు నని విస్తున్నదని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు

ముల్కీ నిబంధనలను అమలు చేసామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినప్పటికీ యీ అంశాన్ని అనవసరంగా కేంద్రానికి నివేదించారని ఆయన అన్నారు

తెలంగాణాపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామంటూ పంటలు గంభీరోపన్యాసాలు చేసున్నారని, దీనివల్ల ఆంధ్రోదరులలో అనవసరపు అనుమానాలు రేకెత్తించడం తప్ప తెలంగాణా అభివృద్ధి ఏమీ లేదని ఆయన అన్నారు

ముఖ్యమంత్రి తెలంగాణాపట్ల చూపిస్తున్నారు పూర్వభేదముఖ్యమంత్రులు ఇప్పటి ముఖ్యమంత్రి యీ శ్రద్ధను ఇది వరకే చూపఉంటే పరిస్థితులు ఇలా ఉండేవి కావని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

హరిజనులకు ఇళ్ళస్థలాల కేటాయింపు ఆర్థిక సహాయంగూర్చి ప్రభుత్వంచేస్తున్న ప్రకటనలన్ని "ఎన్నికల ఎత్తుగడలు" అని ఆయన విమర్శించారు.

ప్రభుత్వోద్యోగులకు సమ్మెకాలానికి జీతాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

తీర్మానాన్ని శ్రీ అచ్యుతరెడ్డి వ్యతిరేకించారు.

స్పీకర్ అధికారాలు డిప్యూటీ స్పీకర్‌కు దత్తం చేయవచ్చా?

విధాన సభలో తర్జన భర్జనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

విధానసభ స్పీకర్ నగరంలోలేని సమయంలో సభావ్యవహారాలు నిర్వహించటానికై స్పీకర్ తన అధికారాలను డిప్యూటిస్పీకర్‌కు దత్తం చేయవచ్చునా అని జనరంజక్ శ్రీ అన్నదాత మాధవరావు నేడు విధానసభ సమావేశంలో వాకించారు

విధానసభ అధికారాలనుండి తనకీవిషయం తెలియచేయలేదని ఇది చట్టవిరుద్ధం కాదా అని శ్రీ మాధవరావు ధ్వజమెత్తిన మహారాష్ట్ర లో ఇదివరకే సిఫార్సు చేసారని తన అధికారాలను డిప్యూటిస్పీకర్‌కు దత్తం చేయవచ్చునా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె గోవిందరావు ప్రశ్నించారు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి సదాశివరావు మాటాడుతూ స్పీకర్ అధికారాలు దత్తంచేయడం రాజ్యాంగ చట్టంలో వివరణ ఏమీలేదు కాబట్టి దీనిని సమర్థించవచ్చునని దానికంటే డిప్యూటీ స్పీకర్‌కు అధికారాని దత్తంచేసే అధికారం స్పీకర్‌కు చట్టంకల్పించలేదు కాబట్టి ఈచర్యనుమార్చుకోవడం కాకపోతే దీనిని భావించవలసి యుంటుందని శ్రీ మాధవరావు అన్నారు

విధానసభ సమావేశాలకు అధికారాల దత్తానికు అవకాశం ఉన్నదని డిప్యూటిస్పీకర్ శ్రీ భానుదేవనాయక్ అన్నారు

రాజ్యాంగ చట్టవిరుద్ధమైన విధానసభ నియమాలకు ఏదేనా అధికారిత్వం ఉన్నదని శ్రీ మాధవరావు అడిగారు

అధికార కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ టి వి రామయ్య మాటాడుతూ ఈ చర్య అనాంగతంకాదని అనుకుంటున్నానని అన్నారు.

సభలో స్పీకర్‌లేని సమయంలో డిప్యూటిస్పీకర్ సభాకార్యక్రమాలు నిర్వహించవచ్చునని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి.హెచ్. కె రావు అన్నారు.

అధికార కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ జి వెంకటరెడ్డి మాటాడుతూ సభలో స్పీకర్ లేకపోవటానికి స్పీకర్‌పట్ల విశ్వాసం కలిగిఉండటానికి సభ్యులకు సంబంధించిన విషయమన్నది విశదీకరించవలసినది అన్నారు

ప్రజాసమితిసభ్యుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి మాటాడుతూ స్పీకర్ తన అధికారాలను డిప్యూటిస్పీకర్‌కు దత్తం చేయడం చట్టవిరుద్ధమనే తాను భావిస్తున్నానన్నారు

ప్రతిపక్ష కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ పగడాల కోటయ్య మాటాడుతూ సభాకార్యక్రమాల నిర్వహణకై డిప్యూటిస్పీకర్‌కు స్పీకర్ తన అధికారాలు దత్తం చేయకపోవడమే సరంలేదనీ అయితే అలా దత్తం చేయటం మాత్రం చట్టవిరుద్ధమనీ అన్నారు

సంబంధనావళిలో లోపం కారణంగా సభాకార్యక్రమాలనుగూర్చి కోర్టులో విచారించి వీలులేదని రాజ్యాంగచట్టంలో ఉన్నదని అధికారకాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కె రామనాథం అన్నారు

స్పీకర్ సభలో లేనప్పుడు డిప్యూటీ స్పీకర్ సభాకార్యక్రమాలు నిర్వహించవచ్చునని చట్టంలోనున్న దిక్కాన స్పీకర్ నగరంలో లేనప్పుడు ఏంచేయాలో చట్టంలోలేదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె విఠల్ గోపాలకృష్ణయ్య అన్నారు

స్పీకర్ అధికారాలను డిప్యూటీ స్పీకరుకు దత్తంచేయడం విషయంలో రాజ్యాంగచట్టంలో వివరణ ఏమీలేదని ఇటువంటి సందర్భంలో స్పీకరు తన అధికారాలను తన్నింటిని డిప్యూటిస్పీకరుకు దత్తం చేయవచ్చునాని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె గోవిందరావు ప్రశ్నించారు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి సదాశివరావు మాటాడుతూ స్పీకర్ అధికారాలు దత్తంచేయడం రాజ్యాంగ చట్టంలో వివరణ ఏమీలేదు కాబట్టి విధానసభ నిబంధనావళి అనుగుణం కాజాలదని అన్నారు

చర్యచట్టవిరుద్ధమేనని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూలసుబ్బయ్య వాదించారు

ఈ చర్యకు వ్యతిరేకంగా చట్టంలో ఏమీలేదు కాబట్టి దీనిని సమర్థించవచ్చునని దానికంటే డిప్యూటీ స్పీకరుకు అధికారాని దత్తంచేసే అధికారం స్పీకర్‌కు చట్టంకల్పించలేదు కాబట్టి ఈచర్యనుమార్చుకోవడం కాకపోతే దీనిని భావించవలసి యుంటుందనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావు మరల పేర్కొన్నారు

స్పీకర్ నగరంలోలేని కాలంలో సభాకార్యక్రమాలు నిర్వహించటానికి తనకు అధికారాలను దత్తం చేయాలనీ అయితే ఈ విషయమై తన తర్కు ఇప్పటికే అవసరమనని శ్రీ భానుదేవ్ నాయక్ అన్నారు

దని అధికారకాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కె రామనాథం అన్నారు

స్పీకర్ సభలో లేనప్పుడు డిప్యూటీ స్పీకర్ సభాకార్యక్రమాలు నిర్వహించవచ్చునని చట్టంలోనున్న దిక్కాన స్పీకర్ నగరంలో లేనప్పుడు ఏంచేయాలో చట్టంలోలేదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె విఠల్ గోపాలకృష్ణయ్య అన్నారు

స్పీకర్ అధికారాలను డిప్యూటీ స్పీకరుకు దత్తంచేయడం విషయంలో రాజ్యాంగచట్టంలో వివరణ ఏమీలేదని ఇటువంటి సందర్భంలో స్పీకరు తన అధికారాలను తన్నింటిని డిప్యూటిస్పీకరుకు దత్తం చేయవచ్చునాని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె గోవిందరావు ప్రశ్నించారు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి సదాశివరావు మాటాడుతూ స్పీకర్ అధికారాలు దత్తంచేయడం రాజ్యాంగ చట్టంలో వివరణ ఏమీలేదు కాబట్టి విధానసభ నిబంధనావళి అనుగుణం కాజాలదని అన్నారు

చర్యచట్టవిరుద్ధమేనని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూలసుబ్బయ్య వాదించారు

ఈ చర్యకు వ్యతిరేకంగా చట్టంలో ఏమీలేదు కాబట్టి దీనిని సమర్థించవచ్చునని దానికంటే డిప్యూటీ స్పీకరుకు అధికారాని దత్తంచేసే అధికారం స్పీకర్‌కు చట్టంకల్పించలేదు కాబట్టి ఈచర్యనుమార్చుకోవడం కాకపోతే దీనిని భావించవలసి యుంటుందనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావు మరల పేర్కొన్నారు

స్పీకర్ నగరంలోలేని కాలంలో సభాకార్యక్రమాలు నిర్వహించటానికి తనకు అధికారాలను దత్తం చేయాలనీ అయితే ఈ విషయమై తన తర్కు ఇప్పటికే అవసరమనని శ్రీ భానుదేవ్ నాయక్ అన్నారు

ఈజిప్ట్ అధికారపక్ష ప్రధాన కార్యదర్శిగా సాదత్ ఎన్నిక

రోమ్ జూలై 24 (పి.టి.ఐ) అరబ్ సోషలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఈజిప్ట్ అధ్యక్షుడు సాదత్ నిన్న ఎన్నికైనారు

భక్తులకు బషీర్‌బాబా ఇంటర్వ్యూలు

హైదరాబాద్, జూలై 24

బషీర్‌బాబామందిరాన్ సెలవురోజైన శనివారం నుండి వచ్చేనెల 6 వ తేదీ గురువారం వరకు భారతీయాబాద్‌లోని నీనా ప్రేమరీస్కూలు ఎదురుగా ఉన్న నందులోని 6-2-941/8 ఇంట్లో ప్రజలు భక్తులకు ఇంటర్వ్యూలు ఇస్తారు ఇంటర్వ్యూ రోజు ఉదయం 6 నుండి 9 గంటల వరకు టోకెన్లుఇస్తారు ఈటోకెన్లు ఉన్న వారికే స్వామి దర్శన మిస్తారు.

యీ సమస్యకు ఒక కారణమేనని ఆయన అన్నారు

ఆంధ్రా అధికారులు ఇచ్చిన అంకెల ఆధారంగానే తెలంగాణా మిగులు నిధులు 107 కోట్లు ఉండాలని ప్రాంతీయసంఘం నిర్ణయించినది భారత కమిటి నివేదికను తాము ఆమోదించలేమని ఆయన అన్నారు

తెలంగాణా అభివృద్ధికి ప్రతి సంవత్సరం ప్రభుత్వం 4 కోట్ల రూపాయలు ఇస్తున్నది దీనిని తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక గ్రాంటు అనడం "అవమానం" అని ఆయన అన్నారు

ఈ తొమ్మిది కోట్ల రూపాయలతో తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక పథకాన్ని దేనినీ ఇవటలేదన్నారు

తెలంగాణా అభివృద్ధికి ఏర్పాటుచేసిన ఉన్నతాధికార సంఘం వద్దనవచ్చిన ప్రయోజనాలేమిటో అనేందికి కాని ప్రాంతీయ సమానతకు కాని తెలుపలేదు ఉద్యోగిమిటి సమావేశానికి హాజరైన తెలంగాణా మంత్రుల సంఖ్యను బట్టి తెలంగాణా పట్ల వారి చెత్త శ్రద్ధ ఉన్నదో తెలుస్తున్నదని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు

ఉన్నతాధికార సంఘమూ ప్రభుత్వోద్యోగులనుండి వచ్చిన 8811 విజ్ఞాపనలలోను 14 నెలల కాలంలో 2867 కేసులను పరిష్కరించినదనీ. యీ లెఖనుచూసి యీ కేసులన్ని పరిష్కారం కావడానికి చాలకాలం పట్టవచ్చు నని విస్తున్నదని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు

ముల్కీ నిబంధనలను అమలు చేసామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినప్పటికీ యీ అంశాన్ని అనవసరంగా కేంద్రానికి నివేదించారని ఆయన అన్నారు

తెలంగాణాపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామంటూ పంటలు గంభీరోపన్యాసాలు చేసున్నారని, దీనివల్ల ఆంధ్రోదరులలో అనవసరపు అనుమానాలు రేకెత్తించడం తప్ప తెలంగాణా అభివృద్ధి ఏమీ లేదని ఆయన అన్నారు

ముఖ్యమంత్రి తెలంగాణాపట్ల చూపిస్తున్నారు పూర్వభేదముఖ్యమంత్రులు ఇప్పటి ముఖ్యమంత్రి యీ శ్రద్ధను ఇది వరకే చూపఉంటే పరిస్థితులు ఇలా ఉండేవి కావని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

హరిజనులకు ఇళ్ళస్థలాల కేటాయింపు ఆర్థిక సహాయంగూర్చి ప్రభుత్వంచేస్తున్న ప్రకటనలన్ని "ఎన్నికల ఎత్తుగడలు" అని ఆయన విమర్శించారు.

ప్రభుత్వోద్యోగులకు సమ్మెకాలానికి జీతాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

తీర్మానాన్ని శ్రీ అచ్యుతరెడ్డి వ్యతిరేకించారు.



వార్షిక పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి

ఆర్యా

రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల విషయముల

ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 25-7-1971

చమత్కార చాటువులు

ఒకరోజు శ్రీ కృష్ణదేవరాయలు సాహిత్య గోష్ఠి జరుపుచూ, అష్టదిగ్గజాలవైపు తిరిగి అన్యాపదేశంగా కొన్ని పద్యాలు చెప్పమని కోరాడట వెంటనే పెద్దన్నగారైన పెద్దనకవి లేచి

రంతుల్మానుమ కక్కుటాధమదరిద్ర
ప్రుద్రకుం దాంగణా
ప్రాంతో లూక మూల తండుకకరా
గానంబు చేకొవ్విదు
ర్దాంతాలీల విశేష లీపిణ పణాం
తర్మాంన సంతోవీత
స్యాంతుండైన కగేంద కదిదట నీజం
బాటమలీ సాగునే

అంటూ తనకు గల ఉన్నత స్థితిని తల్చుకొని మిగిలిన వారిని హేళనచేస్తూ అన్యాపదేశంగా పద్యాన్ని చెపా డట. ఈ పద్యాన్ని వినగానే మిగిలిన కవులందరకు పళ్ళుమండింది అందులోనూ అరణపు కవి ముక్కు తిమ్మన్నగారికి అరికాలి మంట నెత్తికెక్కింది కయ్యాలు పెట్టడం, తటస్థత వినోదం చూసూ ఆనందించటం ప్రభువులందఱకూ పరిపాటే రాయలవారు మునిగుసిగ నవ్వులు నవ్వుతుంటే నంది తిమ్మన్న లేచి

స్థాన విశేష మాత్రమున తామర
పాకున నీటిబొట్టు నిన్
మాని మౌ కీకటబనుచు బోల్చిన
మాతనయింత గర్వమా
మానవతి శిరోమణుల మాలిక
లందును గూర్చవత్తు వో
తానుకలియ్య వత్తువో! విశాసము
నిత్తువో విల్వఁడెత్తువో

అంటూ పెద్దన్నగారి పెద్ద తనాన్నే యి తిపొరున్నూ చెప్పినపద్యం విని పెద్దన గారి ముఖం చిన్నదై పోయిందట.

ఈనంపటన నాడురాయల ఆస్థానంలో జరుగలేదనుకొన్నా నాడు పండితుల మధ్య మత్సరాలుండేవేమి నిర్వివాదాంశమైన విషయం

తెలుగు సాహిత్యంలో చాటు పద్యాలు కోకొల్లలు. ఏదో ఒక సందర్భమునందు సమయమునకు సరిపోవునట్లు రసవంతముగా చెప్పబడిన పద్యములనే చాటువులందురు శబ్దరత్నాకరమందు దీనికి ప్రియమైన మాటయనియేఅర్థము కవులు సందర్భోచితముగా చెప్పు పద్యములు, పడవలెడ్డు అని శబ్దార్థ చంద్రిక తానిశ నిమంటువును యివే అర్థములు నిచ్చుచున్నవి గానీ సరియైన నిర్వచనమీ పద మునకు తెలుగు నిఘంటువులందు దొరకుటలేదు

"వినువారి హృదయములకు చమత్కారము నొదవించి ఉల్లాసమునుకలుగజేయు మాటలను చాటువులందురు". చమత్కారమైన యిట్టి మాటలే ఛందోబద్ధములైనచో వానిని చాటుపద్యములందురు - అని తెలుగు విజ్ఞాన సర్వస్వము(ఆరవభాగము పుట-66)

కవియైన ప్రతివానికి దైనందిన సమస్యలు, రాగద్వేషముల భావ సంచలనము తప్పనిసరి అట్టి కవి హృదయమునందొక విషయముపై తీవ్రమగు భావసంచలనము కలిగినప్పుడు దాని ని ఆశుకూపమున వెలువడజేసిన యెడల ఆ పద్యమే చాటు పగును. ఆంధ్రదేశములో ప్రచారమున నున్న చాటువులను పరిశీలించినచేవలము వేములవాడ భీమకవి వంటివారు చాటు రూపముననే నేటికిని స్మరింపబడుచున్నారు అప్పకవివంటి మహాలాక్షణికులు లక్ష్యములు నొసంగునపుడు అనేక విన్నపాంధ్రకవుల చాటుపద్యములను ప్రమాణీకరించినారు.

ప్రాచీనకాలము నుండియు యను శుతబుద్ధి కవిని సన్మానింపవెనట. ఇట్టిదే మగావచ్చుచున్న చాటువులు అని పరామర్శించు విషయమునుబట్టి యనేక రకములుగా విభజింపవచ్చును. అందునునివి సందర్భానుసారిముగా చెప్పబడు నవిగావున పే కృష్ణాంశములు చెప్పెడిశైలి మారిపోవుచుండును. చాటుపద్యములను స్థూలముగా.

1 చారిత్రక చాటువులు
2 అన్యాపదేశ చాటువులు
3 సమస్యాపూరణ చాటువులు
4 నుతినిందా చాటువులు
5. హాస్య చాటువులు
6 చమత్కార చాటువులు

వీటిలో ఒక్కొక్క దానిని ప్రత్యేకముగా పరిశీలించుటయే ప్రస్తుత వ్యాస ముఖ్యోద్దేశము.

1. చారిత్రక చాటువులు: నేటికి తలించుచుండిన అనేక చాటువులవలన మన ప్రాచీన చరిత్ర కొంతవరకును తెలియుచుండినది ఇట్టిచారిత్రక విషయములను తెలియజేయు చాటువులనే చారిత్రికచాటువులందురు. కవి యీ పద్యములను చెప్పునప్పుడాతని యుద్దేశ్యమిదిగాకపోయినను యీ పద్యములు నేటికి జనుల నోట నివసించుటవలన మనకు అనేక చారిత్రికాంశములు యిందు లభ్యమగుచున్నవి

ఏన చరిత్రయందు కృష్ణదేవరాయల నిరనకాలము కీ శ. 1529యాలేక 1535 యో నిశ్చయముగా తెలియుటలేదు క్రింది చాటువు 1535యే నరియెనదని తెలియజేయుచున్నది.

కోరనయాచక ప్రతతి కూరిని
పద్దశనందు చుదఁగా
నార్యయ శాలివాహన శకాబ్దముల త్రియ
గా బ్లిరోమలం
దారజుపత్సరంబుననిదాపు దినంబున
మామశుద్ధపు,
ష్టే. రవివాసరంబున నృసింహునిశృష్టుడు
బేరె న్వర్గమున్

ద్వారకనున్న కృష్ణుఁడవతార నమా నిని
జెందుకైపడన్,

శ్రీనాథుని చాటువులు నాటి సాంఘిక రాజకీయ విషయములను తెలియజేయుచున్నవి.

అన్యాపదేశ చాటువులు: చెప్పదలచిన విషయమును భంగ్యంతరముగా యెదుట గలవారికి యెవరినియుద్దేశించినదోతెలియునట్లు చెప్పుటయే యీ చాటువులందలి ముఖ్య విశేషము ఇట్టిచాటువులు తెలుగున కంటె సంస్కృతమున హెచ్చుగాగలవు

దాతయైన యొక మహారాజువద్దకునొక కవి వెళ్లగా రాజు విసిగించుకొనెనట. అప్పుడు కవి ఆరాజునెట్లు నుముఖునిగా చేసుకొన్నాడో చూడుడు:

కింజాతోసి చతుష్పథే! పునతర
ప్యాయోసి కిం భాతూ
ఛన్నశ్చేత్పరిలోసికిం ప్రభరైః
పూర్ణోవికింనన్నతః?
హేనద్వ్యక్షి సహస్య సంప్రతిరం
కాశాశిఖా కర్షణ
బ్రేదాహోటన కంజనాని జనతన్సై
రేవదుశ్చేష్టి తః

(ఓ తూ తప్ప క్షమా! నీవు నిన్ను జనులు కొన్నుబట్టుకొని గుంజు చున్నారని, విజ్ఞులుచున్నారని, రాళ్లతో దువ్వుచున్నారని భేదపడుచున్నావే? యిది యెనరితప్ప నీ తప్పేగదా! నీవు నల్వురు నడుచునటి చతుష్పథమున ఏల మొలిచితివి? మొలిచితివిపో నీడగల దానివేయై తివి. తిరిగి ఫలించితివి పైగా యెందుకు వంగితివి ఇని న్యయంకృతాపరాధములే కదా).

ఇది విని రాజు సంతోషాంతః కరణుడై కవిని సన్మానింపవెనట. ఇట్టిదే యొకరో కవిశాకమూరి యేలయజన్మనిని చెప్పిన పద్యమును చూడుడు

బాలుడు కేశలంబెలిన
దాళవలెన్దలితగ: బాధింపన్
దాళవలె దాత యితరుల
కేలావతి శాకమూగ యేలయజన్మా

3 సమస్యాపూరణ చాటువులు: సమస్యాపూరణము అష్టావధాన శతావధానమునందు ప్రచురమైన విషయము. ఇట్టి అవధాన సమయములందు పూరించిన పద్యములను తనచుట్టును గలవారిని సంతోషపఱచుటకై చారిచ్చిన వివిధ సమస్యలను పూరించుటవలన యీ సమస్యాపూరణ చాటువులేర్పడుచున్నవి తెలుగు వాఙ్మయమునందిట్టి చాటువులు లెక్కకు మిక్కిలిగా గలవు సుగ్రీవుని యెడమ కాలు తునకము గఱచెన్"అను సమస్య నెవ్వరో యొక కవి యెంత చక్కగా పూరించెనో చూడుడు

అగ్గారవు నడివీధిలో
నృగహముగ్ధ బొమ్మలాట నేర్పున
నాడన్

విగహములెత్త మఱచిన
సుగ్రీవుని యెడమ కాలు తునకముఁ
గఱచెన్

4 నుతి, నిందా చాటువులు: స్తుతించుటయు నిందించుటయు పత్యక్షముగా నున్నను నరిపోవునుగానీ నిందించుటయందు మాత్రమే జాగరూకత వహింపవలను నిందకొఱకు పద్యము నుపయోగించునపుడుఅది చమత్కారజనకముగానుండుట చాటు పద్యలక్షణము. క్రింది నుతిపద్యమునందు శాస్త్రార సూత కాండమంత్రితి యెవరో కవి యెట్టుపోగడినాడో పరికింపుడు.

కాండా విద్యాసి కాండ భూతారివృద
గ్రివేయశైలే యసా
కాండా టాడిపవేతు మాతుల ఖలా
శాశ్రవం తమరు
త్కాండా ఖండలతుండ పాండర
యశః కర్పూర పేటీ భవ
త్కాండా: రాయనవంతి శాస్త్రధరుని
కాండా దండనాథాగ్రణీ

నిందకుదాహరణముగా క్రింది పద్యములను పరిశీంపుడు దేవలూరి శేశవరెడ్డి యనునాతఁడొక కవీశ్వరుఁడు త్రోవనరుగుచుండగా ఓహో కవీశ్వరులా! యనిగేలి చేసెనట! కొపమువేడెత యాకవీశ్వరుఁడీ పద్యమును జెప్పెను

వీ పట్టినట్టునోరను
వి పట్టదదేమినీకువీ పేలందున్
దీవయు రుచిపుచెనానీ
శేపట్టునదేవలూరు శేశవరెడ్డీ

ఈ పద్యము శేశవరెడ్డికి సరియైన జవాబిచ్చినది ఐనను ఆతడు కోపము నజచుకొనవలసినదియేగానీ కవిని యిట్లు చెప్పితనని అడుగుటకు వీలులేదు కారణమిందు నిందాగర్భితముగా నుండుటయే

5. హాస్యచాటువులు: ఒకసందర్భమున కవి వదుగురునభ్యుల మనస్సు రంజింపజేయుటకు హాస్యముగానుండునట్లు చెప్పెడి చాటువులు ఈచాటువులను తెలుగున బాలగాగలవు కొన్ని ఉదాహరణముకిప్పబడినవి చూడుడు

తీట (గజ్జి :

ప్రథమం పాజి గృహీ తా
పశ్చాదారూఢ జఘనభాగా
నఖముల లాన యోగ్యా
రమయతి రామేవ మామియం
పామా

మొదటపాణిచే గ్రహింపబడి, తరువాత జఘనభాగమెక్కి, నఖముల లాన యోగ్యమై కాంతవలె నన్నురంజించుచున్నది

బాకలివానితో జగడములు పడలేక
ఒకకవి
దాకి వానితోడ జగడాలు పడలేక
నిరిగలాఁడు పట్టుచీరగట్టె
శివుఁడు తోలగప్పె సీయని మది
రోసి
లైరవుండు బటఁబాటవేసె

అని చెప్పెను మరియొక కవియెవరో పొగచుట్టనుగూర్చి దాని మహిమను ఎట్లు చెప్పుచున్నాడో చూడుడు.

పొగ దావనేర్చి భీముడు
పగరన్ బొగరదఁబె నాజి బాహా
కిత్రిస్
పొగ్రదావని దుర్యోధనుఁ
డిగిలించెను రణములోనని హిహి
యనుచున్

ఈ హాస్యచాటువులు సందర్భమునను సరించి వివిధరీతులలోహాస్యరసముచిప్పిల జేయును. తెలుగుసాహిత్యమునందు కావ్య జగతులోలేని హాస్యరస నిర్వహణము చాటువులందు సుష్ఠుగాగలదు. చమత్కారమైన చాటువులు ఇవి పొడుపుకవిత్వంటివి చిత్తవిచిత్రమైన సంధితో బాలురు ఒకరి నొకరు పృచ్ఛించుకొను సమస్యలవంటివే అనేకములు పద్యరూపమున చాటువులుగా ప్రచారమునందున్నవి తలుగునం దిట్టివి మిక్కుటము ప్రత్యేకమిట్టి సమస్యలజెప్పు శతకము దీని భావమేమి తిరుమలేశ అను మకుటముతోగలదు కావ్య వాఙ్మయమున నిట్టి సమస్యలుకొన్ని కొలవి గోగరాజ సింహాసన ద్వాత్రింశికయందు గలవు క్రింది సంస్కృతుల చాటు సమస్యను చూడుడు

వృక్షాగ్రవాసీ నర పక్షిరాజః
చర్మాంబరధారీనవ సోమయాజీ
తినేత్రధారీనవకుశపాణిః
జలంధరః పర్శిఫలోగ్ని మేఘః

(వృక్షముపైనుండునుగానీ పక్షిరాజు చర్మమును ధరించునుగానీ సోమయాజి గాడు మూడు కన్నులవాడునుగానీ ముక్కుటిగాడు అదియేదిః కొబ్బరి కాయ)

ఈ చాటువునందు సమాన ధర్మములు గల కొన్నింటిని చెప్పుకు అదికాని దేదియని ప్రశ్నించుచున్నది. ఉండెడివిషయము నేదాచి వేరొకవిధముగా చెప్పెడి చాటువులను గలవు

చెక్కుల పసగలిగుండును
చక్కని గుబ్బలనెసంగి సొరై
యుండున్
చిక్కుగొక గడియలోపల
మక్కువ నలిగాదు చూడ మహి
మదలిలోన్-జోదులతలువులు

చెప్పదలచిన విషయమును సూటిగా చెప్పకయొంక తిరుగుడుగా చెప్పుట మరియొక చాటువులందలి ముఖ్యలక్షణము ఇందు ప్రఖ్యాత పురాణపాత్రల విభిన్న బంధుత్వములు భంగ్యంతరముగా చెప్పు

(మిగతా రేపు వేజీలో)

ఆవంచ సత్యనారాయణ

చెలువ వలపు

'హ్యూలో! ప్రసాద్‌గారు" అన్నటువంటి సీట్ టోన్ విన్పించగానే ఉలిక్కిపడుగా చుట్టూ పరికించాడు ప్రసాద్

ఎవరు లేరని ధైర్యం చేసుకొని చుట్టు ప్రక్కల చూశాక "హల్లో శ్యామలగారా" "ఉమ...స్కా...రిమండి" అన్నాడు చిరునవ్వుతో

"అబ్బ ఏమిటండి ఎప్పుడు సార్థు చెప్పాను మీకు నేను విడ్ చేసినప్పుడల్లా వినయంగా నోటారా నమస్కారమండి శ్యామలగారు అనొద్దని."

అంది శ్యామల తెచ్చిపెట్టుకొన్న చిరుకోపంతో

"ఐయామ్ వెరీ వెరీ సారీ దేవీగారికి కోపమొచ్చినట్టుంది చూడండి శ్యామల గారు ఇలా మీకు ముక్కు మీద కోపం ముంచె ముందు ముందు చాలా కష్టం మీకే కాదు అందరికి మీ పేరు శ్యామల అనే కంటే ఏ దుర్గ అనో లేక కాళీదేవి అనో పెటుకుంటే ఎంతో బాగుండేది అన్నాడు ప్రసాద్ మునివంటిలో క్రింది పెదవి కొరుకుతూ దీరగా చూశాడు "ఆ... ఏవన్నారు నేను పేరు మార్చుకోవాలా అయితే నేను మాట్లాడనేమో చూడండి" అంది మూతి ముడ్చుకొని

"అదిగో! ఇప్పుడు చెప్పండి మీకు ముక్కు మీద వుంది కోపం ఏదోనరదా కంటే ప్రతిదీ మీరు మరి సీరియస్‌గా తీసుకుంటారేః నేను అసలే ప్రిగానుండే మనిషిని..." అర్థాంతరిలో ఆపాడు ప్రసాద్.

"ఆ... మీ ప్రిగనెస్ రోజూ చూసునే వున్నాంగా మగ వాళ్ళంటే సిగ్గు ఆడ వాళ్ళంటే భయం. అబ్బ! ఏం కోతలు కోస్తారండి సిగ్గుగా అబద్ధాలు పెట్టి మీరు పుట్టారేమో" అంటూ ఎత్తిపొడిచినట్టు మాట్లాడింది శ్యామ్ సైన్‌గా కళ్ళు తిప్పుతూ

"ఆ... చూడండి. మీ మాటలకేం గానీ నేను యింటికెళ్లాలి ఒక బాయ్ ఫ్రెండ్‌కి టెలిఫోన్చాను. ఒహోశ వెయిట్ చెయ్యంటాడు మళ్ళీ కలవనాను ఏం. ప్లీజ్ మీరే అనుకోకండి మళ్ళీ ఎప్పుడు కలుసారు? అంటూ సర్రీస్‌కిమిపనీ వచ్చిన్లా ఒక దాని వెట ఒకటి అడగేశాడు ప్రసాద్

"ఆ... అవునేండి, మీరు గరల్ ఫ్రెండ్స్‌కి ఫ్రైం యిచ్చే దెర్యం మీకులేదని నాకు తెలుసుగా "అంది శ్యామల నన్నగా నవ్వుతూ

"అబ్బ! ఎప్పుడూ నన్ను అనడమే గాని... మీరింతకి చెప్పలేదు నన్ను ఎవరు? ఎక్కడ? కల్సుకోమంటారు" అన్నాడు ప్రసాద్ కాలర్ సర్దుకుంటూ

"ఎక్కడో ఎందుకు ఈవినింగ్ అరింటి ఇంటికి వెచ్చెయ్యండి తీర్గిన్లా మాట్లాడుకుంటాం తప్పకరావాలి రాకపోతే యికజన్మంలో మీతో మాట్లాడను" అంది శ్యామల వెనుదిరిగి

"అలాగే" అంటూ రూమ్ వైపుకు నడకసాగించాడు ప్రసాద్

* * *

రూమ్‌కొచ్చిమెల్లిగాసాఫ్ వెలిగించిఅస్సం గిన్నె పెట్టాడు ఉడికే ప్రైం ఎలాగో ఉంటుందికదా అని మెల్లిగా ఈజి ఛైర్‌లో నడుం వాల్చాడు ప్రసాద్ పాడు ఆలోచనలు తేనెతెటుని ఈగలు ముసురుకోవారంభించాయి. శ్యామల తత్వమే వేరు ఒక ప్రత్యేకమైన మన సత్వం శ్యాముది ఎంత కోమలమైన మనసు చెప్పాలంటే పరో మనసే ముచ్చట లాడాలి అసలు శ్యాముని అర్థంచేసుకోవాలంటే మామూలు వ్యక్తులనిలు లాభంలేదు స్పెషల్ ఎం ఏ సైకాలజీ మెయిన్ వాదయినా శ్యాముని అర్థం చేసుకోడంలో ఫెయిల్ అవుతాడేమో నన్న భయం కలుగక మానదు ఒక నిమిషంలో కోపం... మరో నిమిషంలో జాలి... ఆప్యాయత... అనురాగం... శ్యాము ఒక్కోసారి దోరజీలో గుక్క తిప్పుకోకుండా అలా ప్రీగామాట్లాడేసుంటే గంటలుకూడా క్షణాల్లా యిచే దార్లిపోతాయి ఇవన్నీ శ్యామల ప్రత్యేకమైన ఫీచర్స్. ఆమె కళ్ళలో ఏదో అమాయకత్వం తొంగి చూసుంటుంది. అందుకే శ్యాముని తను ఎంతో లైక్ చెస్తాడు శ్యాముకూడా అంతే. తను వాళ్ళింటికి వెళ్ళితే చాలు "ఆరోజు భోజనమే మానేసినుండి. అదేమిటి శ్యాము యింతా నువు భోంచెయ్యలేదా? బాగా చీకటిపడింది. ఇక నేను వెళతాను." అంటూ నేను లేవబోతే "అదేమిటి ప్రసాద్ అప్పుడేవెళ్ళిపోతారా? మీరు మాటాడితే భోజనమేచెయ్యబుద్ధేయ దంలేదు అసలు ఎందుకో ఆకలే అన్పించడంలేదు అయినా మీ కనులు ఎప్పుడూ యింటిపైన ధ్యాస" అంటూ బంగారుమురి పెటి అటువైపుగా తిరిగింది. ప్లీజ్! దేవి గారు కాంతసే... వుంటాను" అన్నాడు ప్రసాద్ శ్యామ్‌ని ఉద్దేశించి

శ్యాము ఎంతో అదృష్టవంతురాలు. పేరెంట్స్‌తోపాటు సిస్టర్స్ అంతావున్నారు ఇక్కడికి పదిహేనుమైళ్ళదూరంలోవున్న మెలవరంలో కొద్దిగా అనే వుందీట. దాన్ని చూసూ అక్కడే వుండారు శ్యాము యిక్కడ పెనల్ ఫార్మసీ పాలిటెక్నిక్‌లో చేసుంది శ్యాము ఎం తో బిలియంట్ క్లాసు ఫస్టు మిస్ అయితే ఆరోజు భోజనంతో పాటు అన్నీ మానేసుంది. ఒట్టి అమాయకురాలు. ఎంతో కలుపుకోలు లేడీస్‌లో యిలా ఫ్రీగా సోషల్‌గా మిక్సయేవాళ్ళు బహు కొద్దిమంది అందుకనే శ్యాముని తను ఎంతో లైక్‌చేస్తాడు ఆమె కోపంలో ఎన్నన్నా సరే సహిస్తాడు ... కారణం ఆమె మళ్ళీ ఎంతో పశ్చాత్తాపపడి మళ్ళీ ఎక్యూజ్ మీ మొదలు కన్నీళ్ళతో ముగిస్తుంది తన అమాయకత్వపు ధోరణిని శ్యాము నవ్వులో ఒక ప్రత్యేకత వుంది శ్యాము పెద్ద అందంగా లేకపోయినా పరవాలేదు. ఎర్రగా వున్నవాళ్ళలో జతకాకపోయినా నలటివాళ్ళతో పోలిసేమాత్రం అన్యాయం చేస్తున్నామనిపిస్తుంది. నల్లటి రాళ్ళకుల జుట్టు ఆమె స్పెషాల్టి. ఆమె చిరునవ్వు మిత్రులకు నాకాల్టీ ఈమాట తనస్వంతం కాదు. కాలేజి అమ్మాయిలు యినాని మన్‌గా పదానం చేసిన బిరుదు. ఉన్న దాంట్లో టిప్‌టాప్ అంత్ అప్పటికిగా పుండరం ఆమె ఎడిషన్ల్ బ్యూటీ తనకి కలియుగ ప్రవరాఖ్యుడగు సాధారణ నామధేయం. బెగ్గర్ మొదలు బర్గలర్ వరకు ప్రతివాళ్లకి తెలుసు తన ప్రవర్తన తన ఆరేళ్ళ యూనివర్సిటీ "యం. కాం" "లా" నర్సింగులో అనేక సీతాకోక చిలుకల్ని చూశాడు కానీ శ్యాములాంటి ఫ్రీగా వుండే వ్యక్తిగా లంవేసిన దొరకలేదు సరికదా ఎప్పుడు తటస్థవల్లేదు అయినా శ్యామ్ తనను ఎంతో ఆకర్షించింది. ఆకర్షణ సింగిల్ వేటాఫిక్ లా వుంటే సరిపోదు. యిద్దరి మధ్య వున్నపుడే దాని అరానికి నిజమైనరూపం చేకూరుతుంది శ్యామ్‌కు తనకుమధ్య పరిచయం చాలా విచిత్రంగా జరిగింది

ఆ రోజు- వానాకాలం కాకపోయినా సన్నగా తుప్పరపడుతోంది. సన్నతుప్పరలోనికి వెళ్ళాలనిపించింది తనకెప్పుడు తనకు ఇష్టమైన పనులు ఎవరూ లేరు అనుకో అమ్మ తరఫున చెప్పుకొనేని మామయ్య రామయ్య మాత్రం వున్నాడు మామయ్య అనగానే సుబ్బులు జ్ఞాపకం వస్తుంది సుబ్బులు ఎవరోకాదు మామయ్యకూతురు గాను పదేళ్ళ కితం మాట బట్టింపులో మామయ్య బాళ్ళ ఊరు వదిలేసి రావడం ఆ తర్వాత రామినిదు ఎంఎల్ ఎ గారు చేయూత యిచ్చి స్కాలర్‌షిప్పుల ద్వారా మొదట యం. కాం ఆ తర్వాత లా చదివించి ఇంకా బాజ్జీ చేశారు సిన్‌గా ఆయనకి తరంలో ఋణపడి వున్నాడు ఎన్ని సిగ్గులు పడి పినా ఈ కాలంలో వర్గం అన్నిస్తుంది. సుబ్బులు చిన్నప్పుడు బొడుగా, సన్నగా వుండేది తనకిచ్చి సుబ్బుల్ని చేదూలని విశ్వప్రయత్నాలు చేశారు మామయ్య అంతా వీళ్ళివమే ఏమిటః పెళ్ళివిషయంలో తన్ని సంప్రదించకుండా అలుడు ఇంటోనే వున్నారు యికి మురికెట్టి నరి యీ ముసలివాళ్ళ ఆలోచనలు ఎప్పుడూ బూజుపట్ట పుంటాయి హౌస్‌సర్ అన్న గారుపోకలో ఈ లోకం లోకి వచ్చిపడ్డాడు ప్రసాద్ లెటర్ తనదగాడు. దీజ అప్పాయిట్‌మెంట్ ఏది తప్పినా పోటాపోట తప్పదు అయినా అలవాటుగా అది.

* * *

సాయంత్రం కలుసోనని చెప్పిన బాగా నాన్ని నిలబెటుకొవాలిగా అందుకు శ్యాము యింటికి బయలేరాడు తను.

"హార్టి వెల్‌కం ఈజ్ ఎవిలిటేషన్ ఫర్ యూ" అంది శ్యాము చిరునవ్వుతో.

"థ్యాంక్యూ" "ఒక్కరే వున్నారేం". ప్రసాద్ నూటి ప్రశ్న.

"ఆ.....యింతవరకు నేనొక్కదాన్నేగా" కొంచె శ్యామ్ జవాబు

"అబ్బ! అది కాదండి నా వుద్దేశ్యం" అంటూ బ్రేక్ వేశాడు ప్రసాద్

"ప్రసాద్ నూటిగా అడుగుతాను జవాబిచ్చండి""మీపెమ్యారేజిఅయిందా

"అబ్బ! మీకు తెలియా మీరుచెప్పండి" మెండిగా ప్రసాద్ సంభాషణ

"ఆ...కొంత తెలిగును సమాధానం చిరుకోపం అంగవం చేసింది శ్యామ్ ముఖంలో

"యింకా కాలేదు"

"కారణం"

"ప్రస్తుతం మీకు అనవసరమేమో".

"అయినా ఏవయనకి ఆ ముచ్చట కావాలి ప్రసాద్ అవికోర్స్ ఈ విషయం మీ వ్యక్తిగతమైనా యిలా చొరవ తీసుకుంటున్నాను. మీరు సీరియస్‌గా భావిసే... ఐయామ్ వెరీ సారీ" అంటూ విసురుగా అటు వైపుకు ముఖం తిప్పింది.

"అదిగో మళ్ళీ కోప మొచ్చింది మీకు. మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలి దుర్గ (దృష్ట) ద్రవపలుతుదెవదో కాని మీ కోపానికి విరిచ్ అవుతారుండండి".

"అలా విరిం మీరే ఎందుకు కాకూడదు" సూటి వర్షళ్ళు శ్యాముది

ఆ... అంటూ ఆశ్చర్యపోయారు. ప్రసాద్ వైకి. అదేకాదు తన పెళ్ళి విషయం తచ్చింది శ్యామ్ బహుశః యిదే ఉద్దేశ్యం. శ్యామ్‌లాంటి సంస్కారవతి తనకు భార్య... తన అదృష్టానికి తనే ఉప్పొంగిపోయి లోలోన తనకు తనే అభినందించుకున్నాడు ప్రసాద్.

యింతలో శ్యామ్ పేరెంట్స్ వచ్చారు. పరిచయాల అనంతరం శ్యాము పాడరీ తీవ పరిశీలన అనంతరం "మీరు... అని సవ్వు అల్లుడు ప్రసాదాని విరిచురా..." అనే దాక ప్రసాద్ బోలు కోలేకపోయాడు ఆయన తన మామయ్య రామయ్యేనని అయితే సుబ్బులు... శ్యాము ఒకరేనా... కాకూడదు. ఇంతలో రామయ్యగారు. చరిత్ర చెప్పా శ్యాముల పేరు మార్చుకున్నారు. తను అక్కడ పెరిగాలు. గతా అమ్మని పట్నం వచ్చినదు చెప్పినారు అయితే తనకి చిన్నప్పుడు యింతేని సుబ్బులు... యిపేతనే పేదరికానికాశ్యాములవిధిసుజంగా బలియమే "కళ్ళలో పెళ్ళదిరి కనబడ సాగే"రికార్డునన్నగావినిపించింది ప్రసాద్‌కి

"గాలివాన"

సరోజ అందంగా ముస్తాబయింది ఆ చలని సాయంత్రంలోని తియ్యదనాన్ని సంపూర్ణంగా అనుభవించాలనే తహ - తహతో చాలా అందంగా తయారయింది ఆఖరిసారిగా అద్దంలో తన్ను తాను చూచుకొని మహామురిసి పోయింది "ఈ పాలరంగు చీరలో ఈ గులాబిరంగు జాకెట్టులో మోహన్ తనను చూచి చాలా పెద్ద కవిత్వమే చెబుతాడు" అనుకొంది ఈ ఊహ రాగానే ఆమె మేను ఆనందంతో పులకించిపోయింది ఓ మారు నిండుగా నవ్వుకొని ఇంటోంచి బయట అడుగు పెట్టగానే ఆమెకొసమే కాచుకూర్చున్న చలని పిలగాలులు ఆమెను చుట్టుముట్టాయి. అందు కామెకు కోపం వచ్చింది. "వెధవగాలుల." అని గొణుక్కొని తెల్ల జరికొంగును భుజం చుట్టు ప్రక్కలకొంది నడక ప్రారంభించింది మధ్యలో చేతివానిని ఓ మారు చూచుకొని కంద్లింత జేసుకొని "బాబోయ్! అప్పుడే పది నిమిషాలు అల సన్యం అయిందే! అక్కడ మోహన్ ఆలస్యాన్నిభరించలేక పూలనోగడ్డినోసలిపేసుంటాడు లేదా తన కోసం పరుగెత కొసుంటాడు"అనుకొంది అలా అనుకొని మరొక్కమారు మధురంగా మృదువుగా నవ్వుకొంది. నడకలో వేగం హెచ్చించింది అప్పుడే గాలి సుడులు తిరిగింది దాంతో రోడ్డుమీదున్న చెత చెదారం సరోజ ముందు నృత్యం చేయటం ప్రారంభించాయి సరోజ తన తెల్లచీర మాసిపోతుందేమోనని భయపడి వాటి నృత్యం మరో ప్రాణిని వలకరించే దాకా ఆగిపోయింది ఇంతలో ఆకాశంలో మేఘాలు దట్టంగా క్రమ్మి ఆ సాయంకాలాన్ని చీకటిగా మార్చాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నాయ్ సరోజ ఆకాశం వైపు కోపంగా చూచింది " వెధవ వాన! వెధవగాలి "కనిగా తిట్టుకుంది " ఏమైనా సరే ఇవాళ మోహన్‌ను కలుతాల్సిందే" అని నిర్ణయం చేసుకొంది ఆ నిర్ణయంతోనే బస్టాప్ చేరుకొంది బస్సు వచ్చే దిశను చేతివానిని ఓ మారు పరీక్షగా చూచుకొని దీర్ఘంగా నిటూర్చింది బస్టాప్‌లో ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉన్నారు రోడ్డుమీద బాలా మంది ఆకాశం మీద మేఘాల ఐకమత్యాన్ని చూచి భయపడి పారిపోతున్నారు. మళ్ళీ గాలి గట్టిగా వీచింది రోడ్డుమీద దూళి దుమారం ఎవ్వరినీ లెక్క చేయకుండా హాయిగా స్వేచ్ఛగా తేలిపోసాగాయి అందులో ఓ అణువు తెరచి ఉంచబడిన సరోజ కనుపాపలోకి తేలిగ్గా దూరిపోయింది. ఫలితంగా సరోజ కండ్లలో కన్నీళ్లు తిరిగాయి. "ఛీ పాడు ప్రకృతి! సినిమాలలో కథా నాయికా నాయకులకు ప్రకృతి కొంత అనుకూలంగా ఉంటుంది" అని బాధ పడుతూ చేతి బ్యాగ్‌లోని కర్చీఫ్ బయటకు తీసింది ఇంతలో ఎలక్ట్రిక్ దీపాలు తెల్లగా వెలిగాయి. సరోజకు తన చుట్టూరా చీకటి తొలగిపోయినందుకు ధైర్యం ఉత్సాహం కలిగాయి కానీ వెంటనే వర్షం ప్రారంభమయింది ఆకాశంలోంచి టపటప చినుకులు పడుతుంటే సరోజ గుండె దడదడ కొట్టుకోసాగింది. అందుకే కనరాని ఇంద్రుణి ప్రార్థించింది "భగవాన్! ఈ గాలి దుమారాన్ని తొలగించి నన్ను మోహన్ దగ్గరకు చేర్చు ఇక నుంచి రోజూ నీ పటానికి పూజ చేసాను" అని కానీ ఇందుడు కనికరించలేదు వైగా అప్సరసలు చెన్నున్న కట్టాన్నుక తాను సంతోషిస్తున్నట్లుగా "భళి భళి" అని ఉటుము రూపంలో అరిచాడు నరకివై

'రాంబాబు'

గట్టిగా వస్తోన్నారు చల్లాచేమో మూలోకంలో ఆ వస్తోన్నారు పెద్ద వానగా మారి-సరోజ నీడకు చేరే లోపలే ఆపే వీరెను పూరిగా తడిపింది ఇంతలో విద్యుద్దీపాలు ప్రజల ఇక్కట్లను చూడలేక గట్టిగా కండు మూసుకున్నాయి తక్షణం పరిసరాలా గురింపుక మనుషులు పశే ఆవేదన అరుపులతో ఆ ప్రదేశం భయంకరంగా మారిపోయింది పైలోకంలో ఇంద్రుడు విలువైన బంగారు హారాన్ని సరకి మీద విసిరాడేమో మూలోకంలో నా మెఱుపు మెరసి మాయమయింది ఆ మెరుపు జనావళికి ఎంతో మేలు చేకూర్చింది.

మళ్ళీ చీకటి...సరోజ గుండెలో భయం గూడుకట్టుకొంది "తాను వానా రాకముందే ఇంటికి పోయిన బావుండేదేమో. తాను కష్టాలను కొని తెచ్చుకొందేమో"

వెంటనే మరోరకం ఆలోచనలు "తను మోహన్‌తో తప్పకుండా వస్తానని బాగానం చేసింది ఆ బాగ్దానం నిలబెట్టుకోకపోతే ప్రేమకు విలువేముంటుంది ..

అక్కడ మోహన్ తనలాగే తడిసిపోయిఉంటాడు. చలికి వణికిపోతుంటాడు ఉంగరాల జుట్టంతా చెదరిపోయి ఉంటుంది"...ఇక ఆలోచించలేకపోయింది

"ఛీ పాడువాన" వానను మరొక్కమారు తిట్టుకొంది. "నిజంగా ఇప్పుడే ఇక్కడే మోహన్‌ఉంటే ఎంతబావున్నో తనను ఈగాలి వాన నుంచి రక్షించేవాడు జానపదచిత్రాల్లో మాదిరిగా తనను ఎత్తుకుపోయి ఏ నురక్షిత ప్రాంతంలోనో చేరవేసేవాడో!...ఈ ఊహరాగానే ఆపెకు సిగ్గేసింది బుగ్గలు ఎర్రబడ్డాయి

"అబ్బ మోహన్ ఎంతమంచివాడు! అమృత హృదయుడు! తానేకాదు ఎవరైనా సరే కష్టాలలోఉంటే సహించలేడు ఓసారి సరిగా ఇలాంటి పరిస్థితులలోనే ఓయువతిని ఒక దుర్మార్గుడు ఏదో చెయ్యబోతే మోహన్ రక్షించిన సంఘటన— అలాగు చెప్పేసే తనగుండె జలదరించింది

(మిగతా రేపు వేజీలో)

కోపల్లె వెంకటదుర్గాప్రసాద్

కళ్ళతో అభ్యంతరంచెప్పా టవల్ అందుకున్నాడు తను. పరిచయాల అనంతరం రెండు కాఫీ కప్పులలో ప్రత్యక్షమైన శ్యాముని చూసే దానికి మరింత ఆశ్చర్యం వేసింది సభ్యతకి వచ్

టెండర్ నోటీసు

మెల్సిల్ ఫర్ స్టుయిడ్ అండ్ ఫ్రేమ్ తయారు చేసినట్టి అంబిటర్ పట్టే 20 నెంబర్లు పట్టుకొని వెళ్ళుటకు తగిన ఇంటర్ స్టేట్ పాలసీసా క్రేట్ లు సరఫరా చేయుటకు సీలు టెండర్లు పాంట్ మేనేజర్ కార్యాలయం సెంట్రల్ డయరీ నమ్మకృత పాల సరఫరా కేంద్రం లాలాపేట సికింద్రాబాద్-17కు 12-8-71 తేదీ మధ్యాహ్నం 2-00 గంటలలోపు అందజేయవలెను

పూరి వివరాలతో టెండరు షెడ్యూల్స్ దిగువ తెల్పినవారి కార్యాలయంనందు 21-7-71నుండి 12-8-71 మధ్యాహ్నం 1-00 గంటవరకు పని రోజులలో ఆఫీసు వేళల్లో, చలాన్ రూపంలో రు: 5-15 చెలించి పొందవచ్చును. టెండర్ ఫారం ఖరీదు దిగువ ఎకౌంటు పద్దుకు చెల్లించవలెను 124 క్యాపిటల్ బిట్ వే వస్తువ్య వ్యాపార పరకాలైన [a] ఇతర మినరల్స్, వస్తకాలు కె ఐ ఎమ్ పి IX సెంట్రల్ డయరీ, ప్రొక్యూర్ మెంట్ డిస్ట్రిబ్యూషన్ అండ్ ట్రాన్స్ పోర్ట్ [6] క్యాపిటల్ ఎకౌంటు పైన తగ్గింపు రసీదులు రికవరీలు గవర్నమెంట్ డిపాజిట్ "డి" ఇతర మినరల్స్ వస్తకములు కె ఐ ఎమ్ పి సెంట్రల్ డిస్ట్రిబ్యూషన్ ప్రొక్యూర్ మెంట్ వరకు వస్తువులపైన 124 "క్యాపిటల్ బిట్ వే" టెండర్లు 28-7-71 తేదీ మధ్యాహ్నం 2-00 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రం 3-00 గంటలకు తెరువబడును

(సం) ప్లాంట్ మేనేజర్

సెంట్రల్ డైరీ: ఐ ఎమ్ పి లాలాపేట, సికిం: రాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నమీకృత పాలసరఫరా కేంద్రం

టెండర్ నోటీసు

నెయ్యి అమ్మకమునకు స్క్రూ క్యాప్ క్యాపిటితో హెడ్స్ టీ పాలిథిన్ కన్టెయినరు 6280 కలిగివున్న 1 కె జి సరఫరాకు వముకు కంపెనీలు, డీలర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నారు

పూరి వివరాలతో కోరిన టెండర్ షెడ్యూల్స్ ప్లాంట్ మేనేజర్ కార్యాలయం ఐ ఎమ్ పి సెంట్రల్ డైరీ లాలాపేట, సికింద్రాబాద్ నుండి పనిచేయుచోట నేది నుండి పని రోజులో ఆఫీసు వేళలో, టెండర్ షెడ్యూల్ ఖరీదు క్రింద రు 5-15లు దిగువ ఎకౌంటు పద్దుకు సైడ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో చెల్లించి నట్టి చలాన్ చూపించి పొందవచ్చును.

"ప్లాస్టిక్ పాలిథిన్ మీ కన్టెయినరు కె జి సరఫరాకు టెండరు ఫారాల అమ్మకం వడ్డీతో క్యాపిటల్ ఎకౌంటుపైన. ట్రాన్స్ పోర్ట్ (6) తగ్గింపు రసీదులు రికవరీలు గవర్నమెంట్ డిపాజిట్ "డి" ఇతర మినరల్స్ వస్తకములు కె I ఎమ్ పి సెంట్రల్ డిస్ట్రిబ్యూషన్ ప్రొక్యూర్ మెంట్ వరకు వస్తువులపైన 124 "క్యాపిటల్ బిట్ వే" టెండర్లు 28-7-71 తేదీ మధ్యాహ్నం 2-00 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రం 3-00 గంటలకు తెరువబడును

(సం) ప్లాంట్ మేనేజర్

వర్తమాన గ్రహస్థితి

[రవి 26 వరకు పుష్యమి 2 లో 29 వరకు పుష్యమి 3లో; తర్వాత పుష్యమి 4లో; శుక్రుడు ధనిష్ఠ 1లో వక్రగతిలో; బుధుడు 28 వరకు మఘ 2లో; 29వరకూ మఘ 3లో; తర్వాత మఘ 4లో; వక్రగతిలో; శుక్రుడు 25 వరకూ పునర్వసు 3లో; 27 వరకూ పునర్వసు 4లో; 30 వరకూ పుష్యమి 1లో; తర్వాత పుష్యమి 2లో; శని రోహిణి 1లో; రాహువు ధనిష్ఠ 1లో; కేతువు ఆశ్లేష 3లో;

చంద్రుడు 26 వరకూ సింహంలో 29 మధ్యాహ్నం వరకూ కన్యలో తర్వాత తులలో]

గమనిక

మేషాదిరాశుల దిగువ ఇచ్చిన తేదీలు అతక్ర చక్రములోని రవి రాశిని సూచించు గనూ, నక్షత్రములు చంద్రరాశిని సూచించును. బాంధవ సౌరగోచార ఫలితములను రండింటిని మేళవించుకొని పాఠకులు వారి ఫలములను గ్రహించుట యుక్తము.

మేషం

(అశ్వని భరణి కృత్తిక, 1; ఏప్రిల్ 15 నుండి మే 14 వరకు):-

[శని ద్వితీయమున రజతమూర్తి. అర్థాష్టమ శుక్రుడు గురుడు అష్టమమున రజతమూర్తి పాదశుక్రుడు రాహు కేతువులు 10-4 స్థానములలో తామమూర్తులు సామాన్యులు

రవి చతుర్థమున అశుభుడు శుక్రుడు దశమమున శుభుడు బుధుడు పంచమమున అశుభుడు శుక్రుడు తృతీయ చతుర్థములలో శుభుడు

చంద్రుడు 26 వరకు పంచమములో అశుభుడు తర్వాత షష్ఠ సప్తమములలో శుభుడు]

మీకు కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకెంతో మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ, అందజేయగల్గుతుంది ఈ వారపు ద్వితీయార్థంలో మీరు మంచి ధన లాభం నూరంతరుగుతుండటంవల్ల మీకేమీ ఇబ్బంది కలుగదు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర,1 2; మే 15 నుండి జూన్ 14 వరకు):-

[శని జన్మరాశియందు నువరమూర్తి అర్థ శుభుడు గురుడు నవమమున నువరమూర్తి పూర్తి శుభుడు. రాహు కేతువులు 9-3 రాసులలో నువర్గ మూర్తులు తిపాదాధిక శుభులు

రవి తృతీయమున శుభుడు కుజుడు నవమమున అశుభుడు బుధుడు చతుర్థమున శుభుడు శుక్రుడు ద్వితీయ తృతీయములలో శుభుడు.

చంద్రుడు 29 వరకూ చతుర్థ పంచమములలో అశుభుడు తర్వాత షష్ఠమమున శుభుడు]

మీరీ వారంలో ఏ ముఖ్యకార్యక్రమాల తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మిగిలిన దినాలు కూడా అనుకూలంగానే ఉన్నప్పటికీ మీరు ఆశించినంతటి సత్ఫలితాన్ని పొందే వీలుండకపోవచ్చు

మీ ఆర్థికస్థితి మీకీవారంలో సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది ఖర్చులు ఎక్కువగా ఉన్నా దానికి సరిపడ్డ ఆదాయం ఉండటంవల్ల మీ కేమీ ఇబ్బంది అని పించదు పై పెచ్చువారాంతంలో మీకు మంచి ధనలాభం నూచించబడుతోంది.

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ తప్పక అందజేయగలుగుతుంది మీబంధుమిత్రులూ, మీ కుటుంబ మందలి వ్యక్తులు మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు.

మిథునం

(మగశిర 3,4. ఆర్ద్ర పునర్వసు 1 2,3; జూన్ 15 నుండి జూలై 14 వరకు):-

[శని వ్యయమందు లోహమూర్తి పూర్తి పాపి గురుడు షష్ఠమున లోహమూర్తి పూర్తి రాహు కేతువులు 8-2రాసులలో రజితమూర్తులు సామాన్యులు

రవి ద్వితీయమున అశుభుడు కుజుడు అష్టమమున అశుభుడు బుధుడు తృతీయమున అశుభుడు శుక్రుడు ఉన్నరాశియందు ద్వితీయమున శుభుడు.

చంద్రుడు 26 వరకు తృతీయమున శుభుడు తర్వాత చతుర్థ పంచమములలో అశుభుడు]

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మాత్రమే మీ చేతికి కొంత డబ్బు అందుతుంది ద్వితీయార్థంలో ఖర్చులు చాలా ఎక్కువగా ఉండవచ్చు.

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతిని అందజేయగలదిగానే ఉంటుంది. కాని మీరీ వారపు ద్వితీయార్థంలో మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించటం అవసరం.

మీరీ వారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న పనులు కొన్ని మాత్రమే విజయవంతంకాగల వీలున్నది ద్వితీయార్థంలో ఏ ముఖ్యకార్యక్రమాలు, ప్రయోజనకరం కావాలావు.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష; జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు):-

[శని లాభమున నువర్గమూర్తి. పూర్తి శుభుడు గురుడు పంచమమున నువర్గ మూర్తి పూర్తి శుభుడు. రాహు కేతువులు 7-1 రాసులలో లోహమూర్తులు. పూర్తి పాపులు.

రవి జన్మరాశియందు అశుభుడు కుజుడు నవమమున అశుభుడు. బుధుడు ద్వితీయమున శుభుడు. శుక్రుడు వ్యయమందు జన్మరాశి యందు శుభుడు.

చంద్రుడు 25, 26 తేదీలలో ద్వితీయమున అశుభుడు, 27, 28, 29, తేదీలలో తృతీయమున శుభుడు తర్వాత చతుర్థమున అశుభుడు.]

మీకుటుంబ వాతావరణం మీకీవారంలో తప్పక మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. ఈ వారమధ్యంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గటమూ నూచించబడుతున్నాయి

మీరీ వారమధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు అధికభాగం విజయవంతం కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు అధికంగా ఉన్నా ఆదాయం కూడా తగినంత ఉండటంవల్ల ఇబ్బంది ఉండదు

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1; ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు)

[శని దశమమున తామమూర్తి పాదాధిక శుభుడు గురుడు చతుర్థమున తామమూర్తి. పూర్తి పాపి రాహు కేతువులు 6-12 రాసులలో తామమూర్తులు పాదశుభులు,

రవి వ్యయమందు అశుభుడు కుజుడు షష్ఠమున శుభుడు. బుధుడు జన్మరాశియందు అశుభుడు. శుక్రుడు లాభమున, వ్యయమున శుభుడు

చంద్రుడు 26 వరకూ జన్మరాశియందు శుభుడు. 27, 28, 29 తేదీలలో ద్వితీయమున అశుభుడు తర్వాత తృతీయమున శుభుడు]

మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతం కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తాయి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయక తప్పదు

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారంలో ఏ మాత్రమూ మిగుల్చుకొనే వీలుండకపోవచ్చు

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతిని చేకూర్చగలదిగానే ఉంటుంది కాని మీ ఎల్లప్పుడూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1,2, సెప్టెంబరు 15నుండి అక్టోబరు 14వరకు)

[శని నవమంలో రజితమూర్తి. అర్థాధిక శుభుడు. గురుడు తృతీయమున రజితమూర్తి పాద శుభుడు. రాహు కేతువులు 5-11 రాసులలో రజితమూర్తులు

రవి లాభమున శుభుడు కుజుడు పంచమమున అశుభుడు. బుధుడు వ్యయమున అశుభుడు. శుక్రుడు 26 వరకూ దశమంలో అశుభుడు. తర్వాత ఏకాదశంలో శుభుడు.

చంద్రుడు 26 వరకు వ్యయమందు అశుభుడు. 29 వరకూ జన్మరాశియందు శుభుడు. తర్వాత ద్వితీయమున అశుభుడు]

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈ వారమధ్యంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. వారమధ్యంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నప్పటికీ మీరు వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల్గుతారు

మీకుటుంబ వాతావరణం ఈవారమంతా మీకు మనశ్శాంతిని ఉత్సాహాన్ని అందజేయగలదిగానే ఉంటుంది. కాని మీ వీలల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీ వారమధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయిన తప్పక విజయవంతం కాగల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు లభిస్తుంది.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1, 2, 3, అక్టోబరు 15నుండి నవంబరు 14వరకు)

[శని అష్టమమునలోహమూర్తి పూర్తి పాపి. గురుడు ద్వితీయమున లోహమూర్తి అర్థ శుభుడు. రాహు కేతువులు 4-10 రాసులలో నువర్గమూర్తులు త్రిపాద శుభులు.

రవి దశమమున శుభుడు కుజుడు. చతుర్థమున అశుభుడు బుధుడు ఏకాదశమున శుభుడు శుక్రుడు 25 నవమంలో శుభుడు తర్వాత దశమంలో అశుభుడు.

చంద్రుడు 26వరకూ ఏకాదశమున శుభుడు 27, 28, 29 తేదీలలో వ్యయమందు అశుభుడు తర్వాత జన్మరాశియందు శుభుడు]

మీకుటుంబ వాతావరణం మీకీవారంలో మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది ఈవారమధ్యంలో మాత్రం మీ వీలల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయనే చెప్పవచ్చు. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభించటంవల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పొగల్గుతారు

మీ ఆర్థిక స్థితి మీవారంలో తప్పక సంతృప్తి నీయనుంది ఈవారమంతా మీచేతికి ఏదోవిధంగా డబ్బు అందుతూనేఉంటుంది వారాంతంలో ఖర్చులు అధికంగా ఉన్నా మీకేమీ ఇబ్బంది కలుగదు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ జ్యేష్ఠ, నవంబరు 15 నుండి డిసెంబరు 14వరకు)

[శని సప్తమమున తామమూర్తి పాద శుభుడు గురుడు జన్మరాశియందు తామమూర్తి పూర్తిపాపి రాహు కేతువులు 3-9 రాసులలో లోహమూర్తులు, సామాన్యులు.

రవి నవమమున అశుభుడు కుజుడు స్వీయమున శుభుడు బుధుడు దశమమున శుభుడు శుక్రుడు అష్టమనవమములలో శుభుడు

చంద్రుడు 28 వరకూ దశమ ఏకాదశములలో శుభుడు తర్వాత ద్వాదశమున అశుభుడు)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే ముగించివేయ యత్నించటం మంచిది ద్వితీయార్థం మీకంతగా అనుకూల ఫలితాలనీయలేక పోవచ్చు

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని ద్వితీయార్థంలో ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరు ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువచేసుకొనే వీలుండక పోవచ్చు

మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకు తప్పక మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేస్తుంది మీ బంధుమిత్రులు మీకు తప్పక సహకరిస్తారు

ధనుస్సు

(మూల, పూర్వషాఢ, ఉత్తరషాఢ 1 డిసెంబరు 15 నుండి జనవరి 13 వరకు)

[శని షష్ఠంలో సువర్ణమూర్తి పూర్తి శుభుడు గురుడు వ్యయమందు లోహమూర్తి పూర్తి పాపి రాహు కేతువులు 2-8 రాసులలో సువర్ణమూర్తులు పాదాధిక శుభులు.

రవి అష్టమమున అశుభుడు కుజుడు ద్వితీయమున అశుభుడు బుధుడు నవమమున అశుభుడు శుక్రుడు 25 వరకూ సప్తమమున అశుభుడు తర్వాత అష్టమమున శుభుడు

చంద్రుడు 26 వరకూ నవమమున అశుభుడు తర్వాత దశమ ఏకాదశములలో శుభుడు]

మీరీ వారంలో ఏముఖ్య కార్యక్రమాల తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ప్రథమార్థం అంత అనుకూలం కాదు

మకరం

(ఉత్తరాషాఢ 2,3 4,శ్రవణ, ధనిష్ఠ1,2 జనవరి 14 నుండి ఫిబ్రవరి 14 వరకు)

శని పంచమమున రజితమూర్తి. అర్థ శుభుడు గురుడు భాగ్యమున రజితమూర్తి పూర్తి శుభుడు రాహు కేతువులు 1-7 రాసులలో తామమూర్తులు పాపులు.

రవి నవమమున అశుభుడు కుజుడు జన్మరాశి యందు అశుభుడు బుధుడు అష్టమమున శుభుడు శుక్రుడు షష్ఠనవమములలో అశుభుడు

చంద్రుడు 29 వరకు అష్టమ నవమములలో అశుభుడు తర్వాత దశమమున శుభుడు

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది ద్వితీయార్థంలో మీకు సన్నిహితులైన మిత్రులు మీ గృహానికి విచ్చేసి మీకు ఆనందాన్ని ఆలుగజేసారు

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ప్రథమార్థం అంత అనుకూలం కాదు

కుంభం

(ధనిష్ఠ 3,4 శతభిషం, పూర్వాభాద్ర 1 2,3 ఫిబ్రవరి15నుండిమార్చి14వరకు)

శని చతుర్థంలో లోహమూర్తి, పూర్తి పాపి గురుడు దశమంలో లోహమూర్తి పూర్తి పాపి రాహు కేతువులు 12-6 రాసులలో రజతమూర్తులు అర్థ శుభులు

రవి షష్ఠమున శుభుడు కుజుడు వ్యయమందు అశుభుడు బుధుడు నవమమున అశుభుడు శుక్రుడు 26 వరకూ పంచమమున శుభుడు తర్వాత షష్ఠమున అశుభుడు

చంద్రుడు 26 వరకూ సప్తమమున శుభుడు తర్వాత అష్టమి నవమములలో అశుభుడు

ఈ వారంలో మీరీ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ ప్రయత్నించటం మంచిది ద్వితీయార్థం అంతగా అనుకూలం కాదు

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మాత్రమే మీచేతికి కొంత డబ్బు అందుతుంది ద్వితీయార్థంలో ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయి అందువల్ల మీరీ వారంలో ఏ మాత్రము మిగుల్చుకొనే వీలుండక పోవచ్చు

మీ కుటుంబ వాతావరణం కూడా ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది ద్వితీయార్థంలో మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు):-

[శని తృతీయమున తామమూర్తి ద్విపాదశుభుడు గురుడు భాగ్యమున తామమూర్తి అర్థశుభుడు రాహు కేతువులు 11-5 రాసులలో లోహమూర్తులు సామాన్యులు.

రవి పంచమమున అశుభుడు కుజుడు లాభమునశుభుడు బుధుడు షష్ఠమున శుభుడు శుక్రుడు చతుర్థ పంచమములలో శుభుడు

చంద్రుడు 29 వరకూ షష్ఠనవమములలో శుభుడు తర్వాత అష్టమమున అశుభుడు]

మీ ఆర్థికస్థితి మీకీవారంలో సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగా ఉన్నా మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పవచ్చు

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీ మనస్సుకు ఎంతో ఆనందోత్సాహాలు అందజేయగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మీ గృహంలో ఏదైనా శుభ కార్యాలు జరిగే వీలున్నది

మీరీ వారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతంకాగల్గులాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తాయి

మీప్రశ్నకు జవాబు

1 పొతర యాదగిరి, హైదరాబాద్:- తాత్కాలికంగా కొంత ఇబ్బంది కలిగినా సహించి ఉన్నతవిద్యకై ప్రయత్నించటం మంచిది మీ ప్రయత్నం ఫలిసి వస్తుంది

2 కె. నీనప్ప, హైదరాబాద్:- మీభార్య మీకు అనుకూలంగా మెలగటం లేదని విడపోయేందుకు ప్రయత్నించటం మీ విరక్తితనానికి నిదర్శనం మీ భార్యను సుఖపెట్టే మార్గమేదో ఆలోచించండి ఎంత శ్రమయైనా మీ సంపాదన హెచ్చించుకొనేటు ప్రయత్నించండి. మీ సంసారం సుఖదాయకం కాగల్గుతుంది

3 ఎమ్ భూమయ్య రెంజల్:- ఉద్యోగంకొనం ఎదురుచూస్తూ అది లభించకుంటే నిరాశ చెందుతూండటం సరియైన మార్గంకాదు ఒకవంక ఉద్యోగానికి ప్రయత్నాలు సాగిస్తూనే మరోవంకనుండి ఏదోరీతిగా ఏకొంతయినా ధన సంపాదనకై కృషిచేసే అది మీకు భవిష్యత్తులకూడా అత్యధికంగా లాభదాయకం కాగల్గుతుంది.

4 కె.వి. చిరంజీవి జమ్మికుంట:- లయితే ఎమ్ ఎస్ సి చదవండి లేకుంటే వెంటనే ఏ కంపెనీలోనైనా కెమిస్టుగా ఉద్యోగంలో చేరండి అహంభావ పూరితుడైన జమీందారుతో రాజీ పడటము అంటే ఆత్మవిశ్వాసాన్ని, స్వాతంత్ర్యాన్ని కోల్పోవటమన్న మాట. దెబ్బకు దెబ్బతీసే గుండె ధైర్యాన్ని వెంచుకొని స్వాతంత్ర్యాన్ని పురుషలక్షణం గాని లొంగిపోవటం కాదు జమీందారు ఈర్ష్యచెందేటంత మంచి పదవు. ఉద్యోగంసంపాదించుకొనే ప్రయత్నం చేయండి అలా జరిగిననాడు అయనే తో మీచేతుల కలుపుతాడు.

డాక్టరవండి

పోస్టుద్వారా హోమియోపతి వరిక్ ఎమ్. డి. హోమ్. డిప్లొమా పొందండి: ఉచిత ప్రాస్పెక్టసులకు వ్రాయండి.

HIND HOMOEOPATHIC COLLEGE, (ABS) SONEPAT (HARYANA)

35సం॥ అనుభవం

నరి బీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

వివరములకు: ఆండ్ కో ఆసుపత్రి

గోలిగూడ సిటి బస్ డిపో ఎదుట, రామ్ ముందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

JUPITER

ROLLING SHUTTERS

హైదరాబాద్-20 ఫోన్: 72316

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సమీకృత పాలసరఫరా కేంద్రం

టెండర్ నోటీస్

హైదరాబాద్ ప్రాంతం చిల్లింగ్ అండ్ కూలింగ్ కేంద్రాలకు ఫ్రెయాన్ గ్యాస్ సరఫరాకు టెండర్ నోటీసు

మీగోడౌన్‌లో తగినంత సాకు నిల్వ వుంచుతూ, కొటేషన్ నోటీసు పైన పాంట్ మేనేజర్: సమీకృత పాలసరఫరా కేంద్రం లాలాపేట హైదరాబాద్-40 వారికి సరఫరా చేయుటకుగాను హైదరాబాద్ ప్రాంతం: అన్ని పాల చిల్లింగ్ అండ్ కూలింగ్ కేంద్రాలకు ఫ్రెయాన్ 12 గ్యాస్ (దిగుమతి అయినది) మరియు అమోనియా గ్యాస్ సరఫరాకు కిలోగ్రామ్ రేటు పేర్కొంటూ టెండరు పంపవలెను

టెండరు పాంట్ మేనేజర్, సెంట్రల్ డయరీ నమీకృత పాలసరఫరా కేంద్రం, లాలాపేట హైదరాబాద్-40కి 5-8-71 తేదీ మధ్యాహ్నం 2-00 గంటలలోపు పంపవలెను కవరపైన "హైదరాబాద్ ప్రాంతంలోని చిల్లింగ్ అండ్ కూలింగ్ కేంద్రాలకు ఫ్రెయాన్ గ్యాస్ సరఫరాకు టెండర్లు" అని పేర్కొనవలెను టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు తెరుస్తాడు నియమ నిబంధనలతో టెండర్ ఫారాలు, మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్, సమీకృతపాలసరఫరా కేంద్రం లాలాపేట. హైదరాబాద్-40 వారి కార్యాలయం నందు ప్రకటన తేదీ నుండి పని రోజులో ఆఫీసువేళలో టెండర్ డాక్యుమెంట్ ఖరీదు (క్రింద రు: 5-15 (ఐదు రూపాయిల పదిహేను పైసలు) సైడ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ఏ బ్రాంచీలోనైన దిగువ తెల్పిన ఎకౌంటు పద్దుకు చెల్లించిన చలాన్ చూపించి పొందవచ్చును

"124-క్యాపిటల్ బిట్‌లో ప్రభుత్వ వ్యాపార పరకాలపైన (డి) ఇతర మిన్ లేనియస్, వస్తకములు కె ఐ ఎమ్. పి IX సెంట్రల్ డయరీ, ప్రొక్యూర్ మెంట్ డిస్ట్రిబ్యూషన్ మరియు ట్రాన్స్ పోర్ట్ (6) క్యాపిటల్ ఎకౌంటు పైన తగ్గింపు రసీదులు రికవరీలు-టెండర్ ఫారాల అమ్మకం" టెండర్ ఫారాల అమ్మకమునకు చెక్కులు డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించరు

ప్లాంట్ మేనేజర్





ప్రతి వివాహితుడూ నిరోధ్‌గురించి తెలుసుకో వలసిందేమిటి?

ఇది పురుషులకు సురక్షితమైన, సుఖమైన రబ్బరుకొరుగు. అవసరంలేని గర్భధారణ జరుగుతుందేమోనని దిగులుపడనవసరం లేదు. ప్రమాదమంతటా ఆనందమయులయిన లక్షిలాది దంపతులు అనుసరిస్తున్నట్లుగా-మీకు మరి పిల్లలు కావాలనుకొనే వరకు, సంతాన నిరోధం చేసుకోవచ్చు. సర్వోత్తమమైనది, ఆసుపత్రికో, డాక్టరు వద్దకో వెళ్లనవసరంలేకుండానే మీరు నిరోధ్ వాడవచ్చు. జ్ఞాపకం వుంచుకోండి. కుటుంబ నియంత్రణకుగాను తరతరాలుగా ప్రపంచ ప్రసిద్ధిచెందిన పద్ధతి యిది. మీ వైవాహిక జీవితం ఎంత ఆనందదాయకం కాగలదో ఆలోచించండి. మరోపక్క కావాలనుకొనేవరకు నిరోధ్ వాడండి. ప్రభుత్వ సహాయంద్వారా 15 పైసలకు 3 కొనుగోలు స్వల్ప ధరకే అన్నిచోట్ల దొరుకుతోంది.

davp 71/120

హైదరాబాద్ నగరంమధ్యన ఆబిడ్‌రోడ్‌లో రామకృష్ణ థియేటర్‌కు ఆనుకొనివున్న అస్థి

27-7-1971 మంగళవారం ఉదయం 10 గంటలకు

ఆఖరు గొప్పవేలం

ఒక అంగుళం కాగా దొరుకని ప్రదేశంలో 2 పాపులతో అందమైన బంగ్లా మరియు పాపుకు ఒక ఫ్రాంట్‌స్థలం నెం 4-1-825, 824/4 824/5 ప్రధానమైన బిల్డింగ్ బేడ్ లింగ్స్‌కు అదేక్వయబడింది నెలకు రు 750/- అద్దెవచ్చును

"ఎసేట్ (సేల్స్) కార్పొరేషన్" రిజిస్టర్డ్: గవర్నమెంట్, పబ్లిక్ లోనఫండ్ ఆక్షనీర్స్, మ్యూస్ పార్క్ దేవి బాడ్డిలోపల, మోజంజాహీ మార్కెట్ హైదరాబాద్ ఫోన్: 51891

(Khan & Sons)

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం

సికిందరాబాద్ డివిజన్

నెం. 232/బి4/71 తేది 23-7-71

టెండర్ నోటీసు

విషయం: కంటాక్టులు- 1971-72 సంవత్సర కంటాక్టులు - కనక బండి - నీటి బండికి ఎద్దులు - డ్రైవర్ల సరఫరాకు కంట్రాక్టులు - రిటాల్డ్

దిగువ తెల్పిన కంటాక్టుకు 16-8-71 నుండి 31-8-1972 వరకు సీల్డు టెండర్లు 8-8-71 తేదీ మధ్యాహ్నం 3-30 వరకు అందునట్లు కోరుచున్నారు. ప్రతి అంశానికి ఎదురుగా పేర్కొన్న ధరావతు పైకం టెండరుకు జతపరుచవలెను టెండరు అదేరోజు సాయంత్రం 3-45 లకు తెరువబడును.

వరుససంఖ్య	వివరాలు	ధరావతు పైకం
1. (ఎ)	కనక బండికి ఎద్దుల జత, డ్రైవరును సరఫరా చేయుట-	రు. 500/-
(బి)	నీటి బండికి ఎద్దుల జత, డ్రైవరును సరఫరా చేయుట-	

అన్ని వివరాలు. ఇతర నిబంధనలు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికిందరాబాద్ డివిజన్, సర్దార్ పటేల్ రోడ్, సికిందరాబాద్ నుండి ఆఫీసు వేళల్లో పొందవచ్చును

శంకర్‌రావు దేశాయ్

అడిషనల్ కమిషనర్,

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికిందరాబాద్ డివిజన్

ప్రకటన

మొహత్ మీమ్ ఆబ్కారీగారి కార్యాలయము, నిజామాబా

"అ[illegible] గాంధీ పీఠ కృతులాంధ్ర
[illegible] కి నవ్యవిభవముల
యజ్ఞ[illegible] విరాజిల్లగావుత; కృష్ణ
నిత్యకీ[illegible] యుభినవ తత్త్వదర్శనములె
రసికాశ[illegible] ముద్మభాను రుగ్విభవ నిదర్శ
నం[illegible] కృత్రిమమార్గ విమర్శనం
బులె

అని [illegible]రాజ్యకవి శ్రీ వడ్డాది సీతారాము[illegible] మహాకవి పాలకొల్లుగారు "కవిచంద్ర" శ్రీ తోటపల్లి కృష్ణమూర్తిగారి కవితను [illegible]శంసించిరి

ఇని పండిత శిరోమణులకు నాలవాల మైన పాలమూరు మండలమునందు మనికొండ గ్రామవాస్తవ్యులు వైదిక బ్రాహ్మణ కులదీపకులు, గౌతమస గోత్రజులు, శ్రీ తోటపల్లి వంశపారావార సుధాకరులగు బ్రహ్మశ్రీ లంపటంధిళ్ళశ్రీపతి నుండరా బయను పుణ్య దంపతులకు ప్రేమలతా పుష్పమై వికసించి స్వర్గలమై లేది 30 మార్చి 1930లో నవతరించి కృష్ణమూర్తి నామధేయులై విరాజిల్లిరి

పంచవర్ష వాయముననే మాతృమూర్తి వియోగము ననుభవించిరి ప్రాథమిక విద్యాభ్యాసము తడుకుంటలో జరిగెను నందిగామలోని తమ పెనమామ గృహమున, వసవరి, వెలిజెం, పాలకొల్లు సీతారాముబాగు, సంస్కృత పాఠశాలలో నధ్యయనమొనర్చిరి 1952 లో

మామిండ్ల రామగౌడు

నారదసారస్వత పరిషత్తు వారి "విశారదలో విజయపథము నందుకొని తెలుగు పండితులుగా నియమితులై క్రమముగా జరీక్షలనొనగుచు ఎమ్ ఓ ఎల్, పట్టభద్రులైరి

షాదునగరము, బాదేపల్లి, అచ్చంపేట దన్వాడిబిల్లా ఘనపురము ఉన్నత పాఠశాలలలో తెలుగు భాషా బోధకులై ఉత్తమ పండితులని ప్రశంసలందినారు

వనుతము మహబూబునగరమునందు స్థానిక గాంధీరోడ్డు ప్రభుత్వోన్నత పాఠశాలలో నుంటున్నారు మహబూబునగరమునందు బ్రాహ్మణవాడలో స్థిరనివాసమేర్పరచుకొనిరి

పనికొండలోని శ్రీ రామన్నపంతులుచే నక్షరముల నభ్యసించి భటువల్లి శ్రీరామరాజు భాగవతారి నన్నిధిని కవితారహస్యముల నెఱిగిరి నందిగామ శ్రీ మాడుల లక్ష్మణశర్మవద్ద వేదాంత తత్త్వము నవగాహన మొనర్చుకొనిరి వనపర్తి శ్రీ వల్లారామకృష్ణశర్మ వీరికి గీర్వాణ భాషాధ్యాపకులు: ఆంధ్ర బిల్హణ శ్రీ మందూక వృతలక్ష్మణశాస్త్రి లౌకిక పరిజ్ఞానము గలిగించిన గురువు, యజుర్వేదములోని శ్రౌతభాగము జ్యోతిష్యములో పంచదశ కర్మ యాజ్ఞిక భాగములను గూడనేర్చుకొనిన దీక్షాలురు

మహబూబునగరములోని సాహిత్య మిత్రమండలి నిర్వాహకులగాను గ్రంథాలయ కార్యకర్తగాను జిలా పక్షమున నాంధ్ర పారస్వత పరిషత్తునకు కార్యకర్తగా నుండిరి

ముద్రిత కావ్యాలు:-1 శ్రీ తిరుమల దేవతాశతము 2 శ్రీ కన్యకాపరమేశ్వరి శతకము 3 శ్రీ మల్లికార్జున ప్రార్థనావళి అముద్రితములు:-4, వెఱుగానలోల శతకము. 5 నాథోరణి (వదనాలు) 6 భగవద్గీత (పద్యానువాదము) 7 భగవద్గీతా వ్యాసావళి 8 న్యాయములు (విమర్శనాత్మకములు) ఇంకను నాటికలు, బుర్రకథలు మున్నగునవి విరచించిరి

"పొడుపు అను బుర్రకథకు పద్యత్రయము వారచే ద్విశతియ ఉపహుమత లభించినది. కొన్ని పాఠకులకు రచనల పంపగా నవి యథాశీఘ్రముగా తిరిగివచ్చెడివి అందుకని వీరినష్టము రేపతి అయినందున "టి రేవతి" యను నామాంతరముతో "దుండుభి. సంజయ నిర్మాణము. ఆంధ్ర పత్ర. కృష్ణాపత్రికలలో నిగరరచనలు ప్రచురింపబడినవి కవిత్వము చిత్రలేఖనము. నృత్యము వంటి లలితకళల ప్రీతిపాత్రములు

తిరుమల దేవశతకము:-దీనిని పరకనగర్ ఉన్నతపాఠశాల విద్యార్థిబృందము వారు 1967లో ప్రకటించి తమ గురుభక్తిని చాటుకొనిరి.

"తిరుపతి భూధర నివాస! తిరుమల దేవా!"యను మకుటముతో నలభైనదీ శతకరాజము ఇందులో విశేషమేమనగా: బద్యములన్నియు "ర" కార ప్రాసములతో గల కంద పద్యములు విరచితములు.

"లలిత లావణ్య సౌరభోల్లసితమగుచు సొంపు దనరారు మీ కావ్య సుమము తొలుత: దిరుపతీశ్వరు నధళా భరణమయ్యె నింక గనికలా భరణమైయెనగ గన్నె అని పొడకవి శ్రీ పార్థసారథి అయ్యంగారు (కొవ్వూరు) వశసించిరి —

"ఇనుడెందాక: జరించునో వినువీధిని నంతదాక: బృథివీ స్థలిలో ఘనమగు కీరిని మీకృతి కొని తచ్చున్గద కవీంద్ర కోటినుతింపన్

అని శ్రీ రా. సు రాబ్బవి మెచ్చుకొనెను శతకారంభమున "ఉరుతర" అను పద్యముతో. మొదలయ్యెను, శ్రీకారము పద్యాదిని లేకపోవడమొ కవి శేషమనవచ్చును గదా! మచ్చున రెండు.

"తరువుల రక్షించితి వొ
క్కరుండవె రోలీడ్చితెచ్చి కారుణ్యముతో
విరివిగ భక్తులం బోవగ
దిరుపతి భూధరనివాస! తిరుమలదేవా
పరమేశ్వరు విలువిఱచియు
ధరణీసురు బెండియాడి ధర్మంబునకై
యరిగితివా వనమునకున్
దిరుపతి భూధరనివాస! తిరుమలదేవా!

ఇవ్విధముగా శ్రీ రామకృష్ణావతార విశేషముల నుగ్గడించుచు శ్రీ వేంకటేశ్వరునివినుతించెను

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ శతకము:-

ఉయ్యాది మహాబూబునగరము శ్రీవైశ్య సంఘాధ్యక్షులగు బచురింపబడినది.

"కరుణన్ గనుమమ్మ కన్యకా! జగదంబా! మరియు కారుణ్యముం జూపు కన్యకా! జగదంబా! అను రెండు విరళములుగ మిక్కిలుమంత నీ పందపద్యములు సాగినవి శ్రీ తిరుమల దేవశతకమువలె నీ శతకమం గూడ "ర"కార ప్రాసములు గలది రెండు శతకములనేక ప్రాసములతో విరచించిన వీరిప్రజ్ఞా పాటవము ప్రశంసనీయమే గదా! పద్యములన్నియు శ్రీ కన్యకా పరమేశ్వరి గుణగణములను కీర్తించుచు వర్ణించెను

"అరుణ రుచుల చరణంబులం
గరములతో బూజనేయు
కార్యార్థిని, బం
గరు వన్నెల తలీ! నను
గరుణన్ గనుమమ్మ కన్యకా!
జగదంబా!

కోరను గానుక లెవ్వరు
గోరుదు నీదృగ్గరి మనకుంతిత భక్తిన్
దారుణి గవులను బ్రోచియు
గారుణ్యముం జూపు కన్యకా!
జగదంబా!

ఏతథాటిగనేక ప్రాసముతో
రెండు శతకములను
బట్టుదలతో వ్రాసినప్పుడు
కావపుషీ లోపించు
నేమో యనిపించును

శ్రీ మల్లికార్జున ప్రార్థనావళి - దీనికి అచ్చంపేట వాస్తవ్యులు శ్రీ పెద్ద నూర్యనారాయణగు పముదణ భారిమ వహించిరి ఇది అక్షరాను క్రమంబున "అ నుండి ఱ" వఱకుగల ఎబది యాఱక్షరములు మొదట వచ్చునట్లుగా నొక్కొక్క గేయమును వ్రాసిరి ప్రతి గేయము చివర "శ్రీశైలవాసా! అనుమకుటమువలె రాప్పారా పాడుకొనుటకు బాగుగానున్నది

ఇందులో వాడిన పెక్కు పదములకు శబ్దకోషంబులు సహాయ్యమున విరచించినట్లుగా దోచును [illegible] కితిన పదములిందుగ [illegible] అయినాడు పాఠకుల సౌకర్యార్థమై యర్థములగూడ వ్రాయబడినవి ఏకాక్షర నిఘంటువునను సరించి వ్రాసిన శబ్దములిని

బూ-పరి దము, శ్రీ-ఎనుగుదంతము [illegible]-పర్వము, జము-దేశము జాము-గర్వము [illegible]-జ్ఞానము, థ-పర్వతము మిగత శబ్దము [illegible] నులభ గాహ్యములు.

అక్షరమ్మంజేయ - నక్కరమ్ములం గూర్చి

అగ్గలమ్ముగ కవితలల్లెడను గైలాసము-శ్రీశైలవాసా!

"ఆకరము నీనుదు-ఆకరనముగాగ
అగరదంబులమాని-అరాధనలు చేయ
శ్రీశైలవాసా!

కవులికనైన నిందకాలు కవిత్వమునకు స్వస్తి జెప్పి భావరసభరితమైన పజా కవిత్వమును రాయవలయునని పాఠకోత్తములాశించుచున్నారు మొదలే పద్యాలకు విలువ తగ్గుచున్నదని కొందఱు కోరగా కొందఱు తాము నమ్మిన సద్ధాంతములను విన్నవించిరని పట్టుబట్టినారు! ఎవరి యభిమతము. అభిరుచి వారిది గదా

"కవిచంద్ర" అను బిరుదము వీరి కాయ్యమైనదనే యన్నదినుమా! నమస్కరించిన చక్కని కవివంతులు, పండితులు, అన్నిటికి మించిన కవితోత్సాహవంతులు అభేదహృదయులు. "కవిచంద్ర" శ్రీతోటపల్లి కృష్ణమూర్తి

సాంక్రమిక వ్యాధులు

ప్రపంచమున ప్రజల మనుగడకుపంచభూతములే ముఖ్యాధారములు వీనిని మనము సమతుల్యమగు స్థితిలో నుంచి నపుడే నిరోగ శతాయువుగల మనుగడగడపు అట్టి పంచభూతములే విరోధములగుచో ప్రకృతులు వికృతులగామారి సాంక్రామిక వ్యాధులకు కారణమగుచున్నవి ఈ కారణములవలన కలరా పేగు, ఇన్ఫ్లుయెంజా మొదలగునని కలగుచున్నవి తొలత పంచభూతములనుగూర్చి కొంచెము విచారింతము

ఇరువది నాలుగు తత్వములతోగూడిన వైకారికములలో పంచభూతము లిమిడియున్నవి అనగా పంచభూతములకు వికారములెందని వివరయలాముధారముగా యున్నవి ఈ పంచభూతతత్వములగూడ ఒకదానికన్న వేరొకటి గురుత్వముగలదియుండును ఎటనగా పంచభూతములలో విశ్వవ్యాపకము నాకాశతత్వము కనబడకయుండును. దానిని మనము శబ్దతత్వమువలన గ్రహింపగలుగుచున్నాము రెండవది వాయుతత్వము అదియుగూడ అదృశ్యముగానే యుండి ఆకాశమంకన్న గురుత్వము గలిగియుండును. అందు రెండు గుణములు కన్పించుచున్నవి. అవి శబ్ద స్పర్శములు. మూడవది తేజస్సు అంతకన్న గురుత్వము గలిగినది అందు మూడు తత్వములు గలవు అవి శబ్దస్పర్శ రూపములు ఇక నాలుగవది జలము. దీనిలో పైదానికన్న రసమనుబడు గుణమెక్కువ. వీటన్నిటికన్న గురువగు భూమియందు శబ్దస్పర్శరూపరసములేగాక గంధమను గుణమెక్కువగాగలదు ఇటి పంచభూతములు చెడిపోయినచో దేశ స్వాస్థ్యమునకేభంగముకలుగును ఎటులనకొన్ని వికృతములగు భూమములు మొదలగు వాని వలనను ఆటం హైడ్రోజన్ మొదలగు ఆయుధములు గ్యాసుల వలనను పంచభూతములు వికృతిబొంది మనుష్యులు జనపదధ్వంసమునకు గారణములగుచున్నవి దీనికి కారణము చరకసంహితయందు ఆత్రేయుడు స్పష్టముగా చెప్పియున్నాడు

"ప్రకృత్యాది విరూపైర్మను ష్యాణాంయేవిన్యభావాః సామాన్యాస్తద్వైగుణ్యాత్మానకాలః సమాన లింగార్థవ్యాధయో 2 భి నిర్వర్తమానా జనపదధ్వంసయంతితేతు ఖల్విమే భావాః సామాన్యాః జనపదేషు భవంతి తద్యథా - వాయురుదకం దేశః కాల ఇతి."

ప్రకృతి మొదలగు భావములు భిన్నములగనున్నను, ఇతరములగు సామాన్య భావములు వైగుణ్యము నందుటవలన, సమాన లక్షణములగల వ్యాధి ఒకే సమయమునందుగలిగి. గ్రామములను నశింపచేయును. వాయువు, ఉదకము, దేశము, కాలము విరుద్ధములైనపుడు జనపదములను నశింపజేయును

దుష్టవాయు లక్షణములు

ఋతు విపరీత ధర్మములు గలదియు, వీచకుండుట వీచుట కాలుష్యము చలదనము వెచ్చదనము, రూక్షత, భయంకరమైనధ్వని సుడితిరుగుట ఇవి అధికముగ గలదియు, అనిష్టగంధము, అవి రి. ఇనుక, దూళి, పోగలతోగూడినదియునగు వాయువు అనారోగ్య కారణముగ నుండును

జలాశయములందలి గంధ, వర్ణ, రస స్పర్శములు విపరీతములగునపుడు అధికముగ క్లేదము నందినదియును జలమందు సంతరించు జంతువులచేతను, పశులచేతను, విడిచిపెటబడినదియు కుళ్ళించిన జలాశయము నందున్నదియు అసహ్యముగా నున్నదియు మంచి గుణములు నశించినదియునగు ఉదకము అనారోగ్యకారణము

దుష్టదేశ లక్షణము

చెడిన వర్ణము, గంధము, రసము, స్పర్శముగలదియు, అధికమగు క్లేదముతో గూడినదియు పాములు. తాచుపాములు, దోమలు మిడుతలు, ఈగలు ఎలుకలు, గుడగూబలు, గదలు, నక్కలు, మొదలగువానితో గూడినదియు, ధర్మము సత్యము లజ్జ ఆచారము నడవడిక గుణములను విడిచిపెట్టినట్టియు నశించినట్టియు, పిశాచములు తిరుగుచున్నట్లు రోదనధ్వనులు గలిగినట్టియు, దేశము అనారోగ్యకారణము.

దుష్టకాల లక్షణము

ఆయా జంతువుల కుండవలసిన ధర్మములు, వ్యత్యాసముగా గాని, అధికముగా గాని, తక్కువగాగాని యున్న కాలము అనారోగ్యకారణముగ నుండును

మూ॥ ఇహనేవం దోషయుక్తాశ్చతురో భావాన్ జనపదోధ్వంసకరాన్ వదంతి కుశలాః। అతోన్యథా భూతాం స్తుహితాన్యా దక్షతే

